ఆటాపాటా..

యూటీఎఫ్ 50 వసంతాల సందర్భంగా రాజమహేంద్రవరంలో టీచర్స్ ఒలింపిక్స్ ఆటల పోటీలు ఆదివారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. జిల్లాలోని 19 మండలాల నుంచి ఉపాధ్యాయులు తరలివచ్చి పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, శ్యామలాసెంటర్ **- వివరాలు 8లో**

ఆనందాల పూదోట

కాకినాడ రంగరాయ వైద్య కళాశాల 66వ వార్షిక క్రీడా దినోత్సవం ఆదివారం ముగిసింది. ఇందులో భాగంగా సాయంత్రం కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. **- న్యూస్‌టుడే, మసీదు సెంటర్(కాకినాడ)**

వైకాపా పాపం..

ఉద్యోగోన్నతి పొడిగింపుపై సందిగ్ధం

ధవళేశ్వరం, హుకుంపేట: ఉమ్మడి జిల్లాలోని 64 మండలాల్లో రీసర్వే ఉప తహసీల్దార్ల పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా తయారైంది. గత వైకాపా ప్రభుత్వం హడావుడిగా తాత్కాలిక ఉద్యోగోన్నతి కల్పించింది. రెండేళ్ల కాల పరిమితితో ఇచ్చిన ఉద్యోగోన్నతి గడువు ఈనెల 22తో ముగియడంతో అసలు వివాదం తెరపైకి వచ్చింది. ప్రస్తుత నెలకు సంబంధించి 22 రోజులకు మాత్రమే జీతం బిల్లు ఆమోదం తెలపాలంటూ జిల్లా ఖజానా శాఖ నుంచి ఉప ఖజానా అధికారులకు ఆదేశాలు వచ్చాయి. రీసర్వే డీటీల అభ్యర్థన మేరకు వారి నుంచి స్వీయ డిక్లరేషన్‌లు తీసుకొని ఈనెల పూర్తి జీతం చెల్లించేందుకు ఖజానా అధికారులు ఆమోదం తెలిపారు.

ఆర్భాటంగా పోస్టులు సృష్టించి..

గత వైకాపా ప్రభుత్వం క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించేందుకు భూ రీసర్వే డీటీ పోస్టులు సృష్టించారు. రెండేళ్ల కాలానికి సూపర్ న్యూమరరీ పోస్టులు సిద్ధం చేశారు. ఉమ్మడి జిల్లాలోని 64 తహసీల్దారు కార్యాలయాల్లో సీనియర్ సహాయకుడి పోస్టు తాత్కాలికంగా రద్దుచేసి రీసర్వే డీటీలను సూపర్ న్యూమరరీగా మార్చారు. సీనియర్ సహాయకుడు/ఆర్ఐలకు పదోన్నతి కల్పించి, 2022 సెప్టెంబరు 22న అప్పటి రాష్ట్ర భూపరిపాలన ముఖ్య కమిషనరు(సీసీఎల్ఏ) జి.సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

రాజమహేంద్రవరం గ్రామీణ తహసీల్దారు కార్యాలయం

పనులు నిలిచి ఆరు నెలలు..

రీసర్వే పనులు ఆగిపోయి దాదాపు ఆరు నెలలైంది. ఈ పరిస్థితుల్లో పదోన్నతి గడువు పొడిగిస్తారా లేదా అన్న సందిగ్ధత నెలకొంది. మరో రెండేళ్లు పొడిగించాలని రెవెన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకత్వం సీసీఎల్ఏకు వినతి పత్రం ఇచ్చింది. దీనిపై ప్రభుత్వం ఎలాంటి మార్గదర్శకాలు జారీ చేయలేదు.

మార్గదర్శకాలు రావాలి..

రీసర్వే డీటీల ఉద్యోగాలకు సంబంధించి కాలపరిమితి ముగిసింది. కొనసాగించేందుకు మార్గదర్శకాలు జారీకాలేదు. వారిని కొనసాగిస్తారా, రివర్షన్ ఇస్తారా అన్నది ప్రభుత్వ నిర్ణయంపై ఆధారపడి ఉంది.

- నరసింహులు, జిల్లా రెవెన్యూ అధికారి

సొంత గూటికి రిజిస్ట్రేషన్ సేవలు

గ్రామ సచివాలయాల్లోనే అన్ని రకాల రిజిస్ట్రేషన్ సేవలు.. భూములు అమ్మినా, కొన్నా రిజిస్ట్రేషన్ కార్యాలయాల చుట్టూ తిరగనక్కర్లే అంటూ నాటి వైకాపా ప్రభుత్వం ఊదరగొట్టింది. క్షేత్రస్థాయిలో చూస్తే.. సచివాలయాల్లో సౌకర్యాల లేమితో రిజిస్ట్రేషన్లు సరిగా జరగక కక్షిదారులు ఇబ్బందులు పడేవారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిస్థితి చక్కదిద్దే చర్యలు చేపట్టింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలను నిలుపుదల చేస్తూ జీవో విడుదల చేయడంతో భూ క్రయ, విక్రయదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కాకినాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

న్యూస్‌టుడే, గాంధీనగర్(కాకినాడ)

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఎంపిక చేసిన గ్రామాల్లోని సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు అంటూ నాటి వైకాపా ప్రభుత్వం చెప్పినా కక్షిదారులు ఎక్కువమంది రిజిస్ట్రేషన్లకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకే వచ్చేవారు. యూజర్లు, లాగిన్లు ఇచ్చినా కేవలం సేల్, గిఫ్ట్, మార్ట గేజ్, వీలునామాల్లో కొన్ని సేవలు మాత్రమే సచివాలయాల్లో అందుబాటులో ఉండేవి.

బలవంతంగా రుద్దాలని..

సాధారణంగా రిజిస్ట్రార్ కార్యాలయంలో పంద రకాల సేవలు అందుబాటులో ఉంటాయి. వైకాపా హయాంలో అధికారుల ఒత్తిడి కారణంగా రిజిస్ట్రార్ కార్యాలయాల్లో కాకుండా కేవలం సచివాలయాల్లోనే బలవంతంగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ చేపట్టేవారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు చెందిన ఉద్యోగులే ఆయా సచివాలయాలకు వెళ్లి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ చేపట్టేవారు.

- తగిన సామగ్రి లేక ఇబ్బందులు పడుతున్నామని సిబ్బంది చెప్పినా కొన్నిచోట్ల ఉన్నతాధికారులు పట్టించుకోలేదు.
- ఈకేవైసీకి ఉపయోగించే ప్రత్యేక మంత్రా డివైజ్, ఫొటో తీసేందుకు వెబ్ కెమెరాలు లేకపోవడంతో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు అంతగా ఉపకరించడం లేదని రిజిస్ట్రేషన్ శాఖ ఉద్యోగులు ఉన్నతాధికారులకు మొరపెట్టుకునేవారు.
- అవసరమైన స్కానర్, హైస్పీడ్ నెట్ అందుబాటులో లేక రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో తీవ్ర జాప్యంతో క్రయ, విక్రయదారులు ఇబ్బందులు పడ్డారు.
- కొన్ని సేవల పరంగా సచివాలయ సిబ్బందికి అంతగా అవగాహన లేకపోవడంతో తిరిగి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లాలని సూచించేవారు.
- సచివాలయాల వారీగా యూజర్ కోడ్‌లు ఇచ్చి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ మొదలు పెట్టినా డాక్యుమెంట్‌లో స్థలం, వారసత్వపు హక్కులకు సంబంధించిన పద ప్రయోగంలో ఏమాత్రం తప్పులు దొర్లినా సరిచేసుకునేందుకు రిజిస్ట్రార్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుందన్న సందేహంతో సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు చేయించుకునేందుకు పలువురు వెనకడుగు వేశారు. ఈ లోపాలన్నీ గుర్తించిన కూటమి ప్రభుత్వం సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ల నిలుపుదల చేయడంతో రిజిస్ట్రేషన్ల కార్యాలయాలు మళ్లీ కళకళలాడుతున్నాయి.

- వైకాపా విధానాలతో కక్షిదారులకు అవస్థలు
- కూటమి ప్రభుత్వ నిర్ణయంతో ఊరట

గతంలో ఇదీ పరిస్థితి..

జిల్లా	రిజిస్ట్రేషన్లకు ఎంపిక చేసిన సచివాలయాలు	సచివాలయాల పరిధి గ్రామాలు	జరిగిన రిజిస్ట్రేషన్లు
కాకినాడ	105	123	228
అంబేడ్కర్ కోనసీమ	50	53	176
తూర్పు గోదావరి	43	44	726

చరిత్రక నగరిలో ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు

నేడు ప్రారంభించనున్న సీఎం సతీమణి

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో 27 ఏళ్లుగా విద్య, వైద్యం తదితర రంగాల్లో సేవలందిస్తున్న ఎన్టీఆర్ ట్రస్ట్ చారిత్రక నగరంలోనూ వాటిని ఆరంభించనుంది. గోరంట్ల శాంతారావు ఫౌండేషన్ సహకారంతో రాజమహేంద్రవరంలో ఎన్టీఆర్ ట్రస్టు సేవలు నిర్వహించాలని సంస్థ మేనేజింగ్ ట్రస్టీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి నిర్ణయించారు. బ్లడ్ బ్యాంకుతో పాటు మొబైల్ మెడికల్ యూనిట్‌ను సోమవారం ఆమె ప్రారంభించనున్నారు.

-ఈనాడు, రాజమహేంద్రవరం

ప్రారంభానికి సిద్ధమైన రక్తనిధి కేంద్రం

రక్తనిధి సేవలు

ట్రస్ట్ రక్తనిధి కేంద్రాల ద్వారా తలసీమియా, నిరుపేదలకు 8.1 లక్షల మందికి సేవలు అందించామని ప్రతినిధులు తెలిపారు. ఇప్పటి వరకు 13,542 వైద్య శిబిరాలు నిర్వహించామన్నారు. నగరంలోని ప్రకాశ్ నగర్ రౌండ్ పార్కు సమీపంలో బ్లడ్ బ్యాంక్ సెంటర్(రక్తనిధి కేంద్రం) సిద్ధం చేశారు. ఇక్కడ రక్తసేకరణతో అత్యవసర పరిస్థితుల్లో సమకూర్చేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ కేంద్రంలో డబ్ల్యూబీసీ, పీఆర్‌బీసీ, ఆర్‌డీపీ, ఎఫ్ఎఫ్‌పీ, ఎస్‌డీపీ తదితర సేవలు అందుబాటులో ఉంటాయి.

సంచార వైద్యానికి ఆరోగ్య రథం

రాజమహేంద్రవరం పరిసరాలతోపాటు మారుమూల గ్రామాల్లో మొబైల్ మెడికల్ యూనిట్(ఎన్టీఆర్ ఆరోగ్య సంజీవని రథం)తో సేవలందించనున్నారు. వారంలో అయిదు రోజులపాటు గ్రామాల్లో సేవలందిస్తారు. గిరిజన ప్రాంతాలకు ప్రాధాన్యమిస్తారు. ఇందుకుగాను ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో ఇప్పటికి దాదాపు 60 గ్రామాలు గుర్తించినట్లు ఆ సంస్థ వైద్య విభాగం ప్రతినిధులు తెలిపారు. వీటి ద్వారా రోజుకు కనీసం 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ట్రస్ట్ ద్వారా మందులు అందిస్తామన్నారు.

నారా భువనేశ్వరి పర్యటన సాగేదిలా..

సీఎం సతీమణి నారా భువనేశ్వరి ఉదయం రాజమహేంద్రవరం చేరుకుని 10.30 గంటలకు బ్లడ్ బ్యాంకును ప్రారంభించి మీడియా, వైద్యులతో వేర్వేరుగా సమావేశమవుతారు. అనంతరం 11.30 గంటలకు కొంతమూరులో ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్యరథం ప్రారంభించనున్నారు. అక్కడే మెగా వైద్య శిబిరం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటారు. తిరిగి రోడ్డు మార్గంలో విజయవాడ చేరుకుంటారు.

చిరుతను చూశాం

మత్స్యకారుల సమాచారంతో అధికారుల అప్రమత్తం

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో కొద్ది రోజులుగా చిరుత పులి సంచారం కలకలం రేపుతున్న సంగతి తెలిసిందే. రావులపాలెం-కొమరాజులంక సమీపంలో గౌతమి గోదావరిలోని మధ్యలంక ప్రాంతాల్లో చిరుత సంచరిస్తుందన్న వార్త ఆదివారం సాయంత్రం చక్కర్లు కొట్టింది. నారాయణలంకకు చెందిన వెంకన్న, ఊబలంకకు చెందిన గంగరాజులు పులి కనిపించిందని అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. గోదావరిలో వేటకు వెళ్లిన సమయంలో తనకు కనిపించిందని ఒకరు చెప్పగా, తెల్లవారుజామున పడవపై వెళ్తుండగా గోదావరి దుబ్బులు మధ్యలో సడి జరిగిందని మరొకరు చెప్పారు. దీంతో డీఎఫ్ఓ ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో గౌతమి వంతెన సమీపంలో పరిశీలించారు. పరిసర ప్రాంతాల్లో మత్స్యకారులతో తిరిగి స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

చిరుత కోసం గౌతమి వంతెన పైనుంచి చూస్తూ..

లంక ప్రాంతాల్లో పరిశీలిస్తాం

రావులపాలెంలో చిరుత కనిపించిందని చెప్పడంతో వచ్చి పరిశీలించాం. చిరుత కదలికలకు సంబంధించి ఎటువంటి ఆచూకీ లభించలేదు. సోమవారం బోటు సాయంతో గోదావరి మధ్యలంక ప్రాంతాలకు వెళ్లి పరిశీలిస్తాం.

- ప్రసాదరావు, డీఎఫ్ఓ

కొత్త బస్సులు రైట్.. రైట్..

ఆర్టీసీ ప్రయాణికులకు తప్పనున్న వెతలు

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం(రాజమహేంద్రవరం)

ఆర్టీసీకి దశలవారీగా కొత్త బస్సులు సమకూరుతున్నాయి. జిల్లాలోని ఆయా డిపోలకు ఇప్పటికే 18 కేటాయించగా తాజాగా రాజమహేంద్రవరం డిపోనకు మరొకటి వచ్చింది. త్వరలో మరిన్ని వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

గత వైకాపా ప్రభుత్వం ఆర్టీసీ టికెట్ ఛార్జీలు పెంచి ప్రయాణికులపై భారం మోపిందే తప్ప సౌకర్యాలు మెరుగుపర్చలేకపోయింది. కనీసం సొంత బస్సులు కూడా సమకూర్చలేకపోయింది. దీంతో గత అయిదేళ్ల పాటు కాలంచెల్లిన డొక్కు బస్సులతోనే నెట్టుకొచ్చారు. తరచూ అవి మరమ్మతులకు గురై మార్గమధ్యలో నిలిచిపోవడంతో ఇటు ప్రయాణికులు, అటు సిబ్బంది ఇబ్బందులు పడాల్సి వచ్చేది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ప్రయాణికులకు సౌకర్యవంతమైన రవాణా సేవలు అందించే దిశగా చర్యలు చేపడుతోంది. కాలంచెల్లిన, నిర్ణీత కిలోమీటర్లు పైబడి తిరిగిన పాతబస్సుల స్థానే కొత్తవాటిని దశలవారీగా సమకూరుస్తోంది.

జిల్లాలో ఆర్టీసీ డిపోల వారీగా వివరాలు

డిపో	సొంత బస్సులు	అద్దెవి	తిరిగే రూట్లు	ప్రయాణికులు
రాజమహేంద్రవరం	86	56	52	28,885
గోకవరం	45	10	23	16,750
కొవ్వూరు	47	06	18	12,745
నిడదవోలు	28	06	16	9,920

ప్రస్తుతం ఇలా...

జిల్లాలోని రాజమహేంద్రవరం, గోకవరం, కొవ్వూరు, నిడదవోలు డిపోల్లో ప్రస్తుతం 284 బస్సులు ఉన్నాయి. వీటిలో ఆర్టీసీ సొంతానివి 206 కాగా 78 హైర్(అద్దె) బస్సులు. ఇవి నాలుగు డిపోల నుంచి రోజూ 109 రూట్లలో 1.05 కిలోమీటర్ల మేర 272 షెడ్యూల్ సర్వీసులుగా నడుస్తున్నాయి. వీటిలో రోజుకు సగటున 68,300 మంది ప్రయాణికులకు వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్నారు.

తొలగనున్న ఇబ్బందులు

ప్రస్తుతం దూరప్రాంత సర్వీసులుగా తిరిగేవి మినహా లోకల్ సర్వీసులుగా నడిచే పల్లెవెలుగుల్లో చాలావరకు పాతవే. 10 లక్షల కిలోమీటర్లకు పైబడి తిరిగిన సూపర్‌లగ్జరీ, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సుల స్థానంలో ఏమైనా కొత్తవి వస్తే వాటిని పల్లెవెలుగులుగా మార్చుతున్నారు. పూర్తిగా తొలగించిన వాటి స్థానంలో అద్దెవి తీసుకుంటూ వచ్చారు. ప్రభుత్వం మారి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీపై దృష్టిసారించింది. గత నెల నుంచి ఇప్పటివరకు జిల్లాకు కేటాయించిన 19 కొత్త బస్సుల్లో తొమ్మిది ఆర్టీసీ సొంత బస్సులే. వీటిలో రాజమహేంద్రవరం డిపోనకు రెండు సూపర్‌లగ్జరీ, నాలుగు అల్ట్రాడీలక్స్ బస్సులను రిప్లేస్‌మెంట్ కింద కేటాయించారు. నిడదవోలుకు రెండు, కొవ్వూరుకు ఒకటి సూపర్‌లగ్జరీ కేటాయించారు. కొత్తగా కేటాయించిన పది హైర్ బస్సుల్లో ఏడు రాజమహేంద్రవరం, రెండు గోకవరం, ఒకటి కొవ్వూరుకు వచ్చాయి.

ఇటీవల ప్రారంభించిన కొత్త బస్సులు

క్రీడాస్ఫూర్తి చాటాలి

దానవాయిపేట(రాజమహేంద్రవరం): ప్రతిఒక్కరూ క్రీడాస్ఫూర్తితో పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు. రాజమండ్రి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేసిన రెండురోజుల రాష్ట్రస్థాయి న్యాయవాదుల క్రీడాపోటీలు ఘనంగా ముగిశాయి. ఆదివారం జరిగిన ఫైనల్స్‌లో విజేతలకు ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పోటీతత్వం ఉండాలన్నారు. తనకు క్రీడలంటే ఎంతో ఆసక్తి అని, ఆ స్ఫూర్తితోనే న్యాయమూర్తిని కాగలిగానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బార్‌కౌన్సిల్ సభ్యుడు, సీనియర్ న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు, రాజమండ్రి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తవ్వల వీరేంద్రనాథ్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శి కాశీ శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీ పెళ్లూరి రమేష్, కర్ర హనుమంతరావు, ధర్నాలకోట వెంకటేశ్వరరావు, బీరా అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా విజేతలతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత తదితరులు

విజేతలు వీరే.. షటిల్ డబుల్స్‌లో రాజమహేంద్రవరానికి చెందిన డీవీవీ త్రినాథ్, కె.హ్యాపీవినోద్, సింగిల్స్‌లో కె.హ్యాపీవినోద్, మిక్స్‌డ్ డబుల్స్‌లో కె.హ్యాపీవినోద్, కడియాల సరిత, షటిల్ మహిళల సింగిల్స్, డబుల్స్‌లో విజయవాడకు చెందిన రాధాకిరణ్మయి, బి.సునీత, చెస్ విభాగంలో విజయవాడకు చెందిన ఎం.శ్రీనివాసరావు, క్యారమ్స్‌లో విజయవాడకు చెందిన శ్రీనివాసరావు, డబుల్స్‌లో విజయవాడకు చెందిన రానాప్రసాద్, విక్టర్ విజేతలుగా నిలిచారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక నేడు

రాజమహేంద్రవరం కలెక్టరేట్: కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక జిల్లాస్థాయి కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ ప్రశాంతి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి వివిధ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తామన్నారు. డివిజన్, మున్సిపల్, మండల కార్యాలయాల్లోనూ అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. ప్రజలు తమ సమీపంలోని కార్యాలయాల్లో అర్జీలు అందజేయొచ్చని సూచించారు.

వెంకన్న బ్రహ్మోత్సవాల వేళ వర్చువల్ సేవలు రద్దు

ఆత్రేయపురం: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లలో దేవస్థానం అధికారులు నిమగ్నమయ్యారు. ఇందుకు రూ.80 లక్షలతో ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అక్టోబరు 21 నుంచి 29 వరకు జరిగే ఈ ఉత్సవాలకు సుమారు లక్ష మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. ఉత్సవాల రోజుల్లో వర్చువల్ సేవలైన అష్టోత్తర పూజలు, కల్యాణం కార్యక్రమాలు రద్దు చేసినట్లు తెలిపారు. వివరాలకు 08855 271888లో సంప్రదించవచ్చని అన్నారు. ఒకటిన్నర లక్షల ప్రసాదం లడ్డూల తయారీకి చర్యలు చేపట్టారు. దేవస్థానం డీసీ చక్రధరరావు ఉత్సవాల నిర్వహణపై సిబ్బందికి తగు సూచనలు చేశారు.

ఉదారత చాటుకున్న మంత్రి

కడియం, న్యూస్‌టుడే: రహదారిపై ఓ యువతి ప్రమాదానికి గురికావడం చూసిన మంత్రి దుర్గేష్ తక్షణం స్పందించి వైద్య సపర్యలు చేసి ఉదారత చాటుకున్నారు. కడియపులంక పంచాయతీ పరిధి వెంకాయమ్మపేట జాతీయ రహదారిపై రెండు బైకులు ఢీకొన్నాయి. ఈ ఘటనలో మూలసాన అగ్రహారానికి చెందిన ఓ యువతి కిందపడి గాయాలపాలైంది. అదే సమయంలో రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేశ్ రావులపాలెం నుంచి రాజమహేంద్రవరం వైపు వస్తున్నారు. ప్రమాదాన్ని గమనించిన మంత్రి కాన్వాయ్‌ని ఆపారు. గెడ్డానికి గాయమైన యువతికి తన కారులో ఉన్న మెడికల్ కిట్ తీసి ప్రాథమిక చికిత్స అందించారు. ఆమెకు అవసరమైన వైద్యసదుపాయాన్ని అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ ప్రమాదంలో యువతి వాహనం కొద్దిగా అదుపు తప్పి ఉంటే మంత్రి కాన్వాయ్‌లోకి దూసుకెళ్లేది. స్వల్ప గాయాలు కావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదానికి కారణమైన వాహన చోదకుడిని మందలించారు.

ప్రమాదంలో గాయపడిన యువతికి ప్రాథమిక చికిత్స అందిస్తున్న మంత్రి దుర్గేశ్

తిరుమల లడ్డూ పవిత్రత కాపాడుకుందాం..

తిరుమల లడ్డూ ప్రసాదం పవిత్రతను కాపాడుకుందామని తాళ్లపూడిలోని ధర్మజాగరణ సమితి సభ్యులు ఆదివారం ద్విచక్రవాహన ప్రదర్శన చేపట్టారు. తాళ్లపూడి బజారు కూడలి నుంచి కాషాయరంగు జెండాలతో ప్రదర్శన చేపట్టారు. హిందూ దేవాలయాల పవిత్రతను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. సనాతన ధర్మాన్ని రక్షించుకుందామన్నారు. హిందూ ధర్మ రక్షణలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. లడ్డూ కల్తీ చేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బోర్రా శ్రీరామమ్మూర్తి, అడ్డా మోహన్, కలిశెట్టి సన్యాసినాయుడు, సింగం శివరామకృష్ణ, ఇండుగుల రామకృష్ణ పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, తాళ్లపూడి**

ద్విచక్ర వాహన ర్యాలీలో ధర్మజాగరణ సమితి సభ్యులు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

అశ్రునివాళి

పనిపట్ల మీకున్న నిబద్ధత, ఉన్నతమైన మీ ఆలోచనలు, విలువలు ఎందరికో స్ఫూర్తిదాయకం. మీరు ఎప్పటికీ మా హృదయాలలో చిరస్థాయిగా నిలిచి ఉంటారు.

శ్రీ RSRKV రంగరాజు గారు

1958 - 2024

నాగార్జున ప్లాస్టిక్స్ | ఆదిత్య ఎలక్ట్రానిక్స్ | గ్రీన్ స్పేస్
స్నేహా ఏజెన్సీస్ | నాగార్జున ఫామ్స్ | గోదావరి అగ్రి ఫామ్స్

బాధాతప్త హృదయాలతో...

స్నేహితులు మరియు పార్టనర్స్

(c) eenadu

COLLECTOR'S OFFICE, KAKINADA

Ref.Coordn/(Elecs)-1/188/2024 Dt.30-09-2024

ANNEXURE - A

PREPARATION OF ELECTORAL ROLLS OF EAST-WEST GODAVARI GRADUATES' CONSTITUENCY OF ANDHRAPRADESH LEGISLATIVE COUNCIL

Notice under rule 31(3) of the Registration of Electors Rules, 1960

In pursuance of rule 31(3) of t he Registration of Electors Rules, 1960 each of the Electoral Registration Officers whose particulars appear in the **FIRST SCHEDULE** below calls upon every person entitled to be registered in the electoral roll of the constituency mentioned therein to send to, or deliver at, his office on or before the **6th November 2024 (Wednesday)** at the latest an application in Form-18 appended to the Registration of Electors Rules, 1960 and reproduced in the second schedule below, for inclusion of his / her name.

(2) The applications may also be sent to the Assistant Electoral Registration Officers / Designated Officers whose particulars are shown in the First Schedule below.

Applications can also be filed online at http://www.ceoandhra.nic.in

As the electoral rolls for the Graduates' Constituencies are required to be prepared afresh every time before an election, all persons whose names are included in the existing electoral rolls for these Constituencies should also **submit fresh applications in the prescribed form.**

Qualifications - Every person who is a citizen of India, and is ordinarily resident in the constituency and has for **atleast 3 years before 1st November 2024 (i.e., qualifying date)** been either a Graduate of a University in the territory of India or in possession of an equivalent qualifica tion is eligible to be included in the electoral roll. The list of the said equivalent qualifications is available with the officers mentioned in the Fi rst Schedule below. The period of three (3) years shall be computed from the date on which the result of the qualifying degree examination was declared and published by the University or other authority concerned.

(3) The application in Form 18 **(annexed at SECOND SCHEDULE)** must be duly supported by any one of the following forms of documentary evidence in all cases:-

(a) The degree or diploma certificate in original granted by the University or Institution concerned or any copy thereof ***duly self attested and duly authenticated by any of the Additional Designated Officers, who is of the rank of :- (a) Tehsildars; (b) Principals of the Govt. Degree Colleges / Inter Colleges; (c) Principals of the Govt. Girls Degree Colleges/ Girls Inter Colleges;*** d) joint Block Development Officers of all Blocks; (e) Executive Officers (Gazetted) of Nagar Palikas / Nagar Panchayats; (f) All the Gazetted Officers of the District concerned (g) Notary Public; or

(b) A copy of an entry in the Government record or a certificate issued to a Graduate employee by the Gazetted Head of Offices, in the pre-scribed format which is reproduced as **THIRD SCHEDULE** below, on the basis of entries in Government records in his custody or a copy of an entry in the record of the Statutory Body, Corporation or Public Undertaking specifying the degree or diploma certificate possessed by the claimant duly attested by the Head of the office concerned; **or**

(c) An attested copy of the card of registration as registered Graduate issued by the University, a certified copy of the relevant entry in the list of registered Graduates' the Roll of Advocate, the register of Medical Practitioners, the register of Chartered Accountants, the register of Engineers maintained by Institute of Engineers etc., **or**

(d) An affidavit by the claimant supported by a certificate from the Registrar of the University, or the Principal of a College affiliated to any University or from the Head of the Department of such College under whom He / She had studied, **or**

(e) The mark sheet in original granted by the university **or** Institution concerned or any copy thereof ***duly self attested and duly authenticated by the Additional Designated Officer*** provided that there is clear indication there that claimant has passed the concerned examination.

(4) The eligible persons should apply for enrolment of their names in the prescribed **Form 18** along with supported documents listed in para 3 above, as per the procedure given below :-

a) In case where the applications are sent by post to the ERO/AERO/ Designated Officer, the applicant has to enclose with his application, a copy of his degree certificate / mark sheet duly self-attested and duly authenticated by the Additional Designated Officer.

b) In cases where the applicant directly submits his application in person before the Designated Officer duly appointed for the purpose, he will produce the original degree certificate / mark sheet before the Designated Officer, who will verify the copies with the originals and return back the originals.

(5) Any application where the above procedure is not followed, will be summarily rejected by the ERO as incomplete.

(6) Applications in bulk whether submitted in person or by post, shall not be considered for inclusion by the ERO. However, the Head of the Institutions may forward the applications of all his staff together. One member of a family may also submit the Form 18 of the other members of the same family and may get the certificate verified by producing original certificates in respect of each member or submitting copies of supporti ng documents duly self-attested by the applicant and duly authenticated by the Additional Designated Officer.

(7) It should be noted that any person who makes a statement or declaration in the application which is false and which he either knows or believes to be false, or does not believe to be true will be punishable under section 31 of the Representation of People Act, 1950.

(8) Printed applications in Form 18 may be obtained from the Offices of ERO/AEROs/Designated Officers. Manuscript, typewritten, cyclostyled or privately printed forms / will also be accepted.

FIRST SCHEDULE

Name of the Constituency : East – West Godavari Graduates' Constituency

Extent : Erstwhile East Godavari and West Godavari Districts

Name (Sarvasree)	Designation	Office Address	Contact Telephone No.	Extent of Jurisdiction
1	2	3	4	5
ELECTORAL REGISTRATION OFFICER				
Dr. D.Thippe Naik	District Revenue Officer, Kakinada District, Kakinada	Collector's office, Kakinada District, Kakinada	9849903862	East-West Godavari Graduaters' Constituency

ASSISTANT ELECTORAL REGISTRATION OFFICERS

Sl. No.	Designation	Office Address	Contact Telephone No.	Extent of Jurisdiction
1	Sub-Collector, Rampachodavaram	Sub-Collector's Office, Rampachodavaram	9440801442	Rampachodavaram Revenue Division
2	Revenue Divisional Officer, Kovvur	RDO's Office, Kovvur	9491041425	Kovvuru Revenue Division
3	Revenue Divisional Officer, Narsapuram	RDO's Office, Narsapuram	9491041423	Narasapuram Revenue Division
4	Revenue Divisional Officer, Rajamahendravaram	RDO's Office, Rajamahendravaram	9849903863	Rajamahendravaram Revenue Division
5	Revenue Divisional Officer, Eluru	RDO's Office, Eluru	9491041424	Eluru Revenue Division
6	Revenue Divisional Officer, Jangareddigudem	RDO's Office, Jangareddigudem	9491041426	Jangareddigudem Revenue Division
7	Revenue Divisional Officer, Kakinada	RDO's Office, Kakinada	9849903864	Kakinada Revenue Division
8	Revenue Divisional Officer, Peddapuram	RDO's Office, Peddapuram	9849903865	Peddapuram Revenue Division
9	Revenue Divisional Officer, Amalapuram	RDO's Office, Amalapuram	9849903866	Amalapuram Revenue Division
10	Revenue Divisional Officer, Ramachandrapuram	RDO's Office, Ramachandrapuram	9618415521	Ramachandrapuram Revenue Division
11	Revenue Divisional Officer, Bheemavaram	RDO's Office, West Godavari, Bheemavaram	6302023578	Bheemavaram Revenue Division
12	Tahsildar, Gollaprolu	Tahsildar's Office, Gollaprolu	9849903880	Gollaprolu Mandal
13	Tahsildar, Kajuluru	Tahsildar's Office, Kajuluru	9849903877	Kajuluru Mandal
14	Tahsildar, Kakinada Rural	Tahsildar's Office, Kakinada Rural	9849903875	Kakinada Rural Mandal
15	Tahsildar, Kakinada Urban	Tahsildar 's Office, Kakinada Urban	9849903874	Kakinada Urban Mandal
16	Tahsildar, Karapa	Tahsildar's Office, Karapa	9849903908	Karapa Mandal
17	Tahsildar, Kothapalli	Tahsildar's Office, Kothapalli	9154247464	Kothapalli Mandal
18	Tahsildar, Pedapudi	Tahsildar's Office, Pedapudi	8008803207	Pedapudi Mandal
19	Tahsildar, Pithapuram	Tahsildar's Office, Pithapuram	9849903918	Pithapuram Mandal
20	Tahsildar, Samalkota	Tahsildar's Office, Samalkota	9849903876	Samalkota Mandal
21	Tahsildar, Thallarevu	Tahsildar's Office, Thallarevu	9849903878	Thallarevu Mandal
22	Tahsildar, Gandepalli	Tahsildar's Office, Gandepalli	9849903884	Gandepalli Mandal
23	Tahsildar, Jaggampeta	Tahsildar's Office, Jaggampeta	9849903883	Jaggampeta Mandal
24	Tahsildar, Kirlampudi	Tahsildar's Office, Kirlampudi	9849903886	Kirlampudi Mandal
25	Tahsildar, Kotananduru	Tahsildar's Office, Kotananduru	8008803205	Kotananduru Mandal
26	Tahsildar, Peddapuram	Tahsildar's Office, Peddapuram	9849903881	Peddapuram Mandal
27	Tahsildar, Prathipadu	Tahsildar's Office, Prathipadu	9849903885	Prathipadu Mandal
28	Tahsildar, Rowthulapudi	Tahsildar 's Office, Rowthulapudi	9154247588	Rowthulapudi Mandal
29	Tahsildar, Sankhavaram	Tahsildar 's Office, Sankhavaram	9849903906	Sankhavaram Mandal
30	Tahsildar,Thondangi	Tahsildar's Office, Thondangi	9849903907	Thondangi Mandal
31	Tahsildar, Tuni	Tahsildar's Office, Tuni	9849903887	Tuni Mandal
32	Tahsildar, Yeleswaram	Tahsildar's Office, Yeleswaram	9849903921	Yeleswaram Mandal
33	Tahsildar, Chagallu	Tahsildar's Office, Chagallu	9491041471	Chagallu Mandal
34	Tahsildar, Devarapalli	Tahsildar's Office, Devarapalli	9491041478	Devarapalli Mandal
35	Tahsildar, Gopalapuram	Tahsildar's Office, Gopalapuram	9491041484	Gopalapuram Mandal
36	Tahsildar, Kovvur	Tahsildar's Office, Kovvur	9491041468	Kovvur Mandal
37	Tahsildar, Nallajerla	Tahsildar's Office, Nallajerla	9491041451	Nallajerla Mandal
38	Tahsildar, Nidadavole	Tahsildar's Office, Nidadavole	9491041470	Nidadavole Mandal
39	Tahsildar, Peravali	Tahsildar's Office, Peravali	9491041473	Peravali Mandal
40	Tahsildar, Tallapudi	Tahsildar's Office, Tallapudi	9491041469	Tallapudi Mandal
41	Tahsildar, Undrajavaram	Tahsildar's Office, Undrajavaram	9491041474	Undrajavaram Mandal
42	Tahsildar, Anaparthi	Tahsildar's Office, Anaparthi	9849903910	Anaparthi Mandal
43	Tahsildar, Biccavole	Tahsildar's Office, Biccavole	9866484845	Biccavole Mandal
44	Tahsildar, Gokavaram	Tahsildar 's Office, Gokavaram	8008803194	Gokavaram Mandal
45	Tahsildar, Kadiam	Tahsildar 's Office, Kadiam	9849903901	Kadiam Mandal
46	Tahsildar, Korukonda	Tahsildar's Office, Korukonda	9704429999	Korukonda Mandal
47	Tahsildar, Rajahmundry Rural	Tahsildar's Office, Rajahmundry Rural	9849903860	Rajahmundry Rural Mandal
48	Tahsildar, Rajahmundry Urban	Tahsildar's Office, Rajahmundry Urban	9849903898	Rajahmundry Urban Mandal
49	Tahsildar, Rajanagaram	Tahsildar's Office, Rajanagaram	9849903900	Rajanagaram Mandal
50	Tahsildar, Rangampeta	Tahsildar 's Office, Rangampeta	9849903882	Rangampeta Mandal
51	Tahsildar, Seethanagaram	Tahsildar's Office, Seethanagaram	9581113334	Seethanagaram Mandal
52	Tahsildar, Allavaram	Tahsildar's Office, Allavaram	9849903861	Allavaram Mandal
53	Tahsildar, Amalapuram	Tahsildar 's Office, Amalapuram	9849903888	Amalapuram Mandal
54	Tahsildar, I.Polavaram	Tahsildar 's Office, I.Polavaram	8008803203	I.Polavaram Mandal
55	Tahsildar, Katrenikona	Tahsildar's Office, Katrenikona	8008803199	Katrenikona Mandal
56	Tahsildar, Malkipuram	Tahsildar 's Office, Malkipuram	9849903892	Malkipuram Mandal
57	Tahsildar, Mamidikuduru	Tahsildar's Office, Mamidikuduru	8008803204	Mamidikuduru Mandal
58	Tahsildar, Mummidivaram	Tahsildar's Office, Mummidivaram	9849903897	Mummidivaram Mandal
59	Tahsildar, Razole	Tahsildar 's Office, Razole	9849903891	Razole Mandal
60	Tahsildar, Sakhinetipalli	Tahsildar's Office, Sakhinetipalli	9849903893	Sakhinetipalli Mandal
61	Tahsildar, Uppalaguptam	Tahsildar's Office, Uppalaguptam	8008803200	Uppalaguptam Mandal
62	Tahsildar, Ainavilli	Tahsildar's Office, Ainavilli	9849903105	Ainavilli Mandal
63	Tahsildar, Alamuru	Tahsildar's Office, Alamuru	9849903902	Alamuru Mandal
64	Tahsildar, Ambajipeta	Tahsildar's Office, Ambajipeta	9849903890	Ambajipeta Mandal
65	Tahsildar, Atreyapuram	Tahsildar's Office, Atreyapuram	8008803202	Atreyapuram Mandal
66	Tahsildar, Kothapeta	Tahsilda r's Office, Kothapeta	9849903894	Kothapeta Mandal
67	Tahsildar, P Gannavaram	Tahsildar's Office, P.Gannavaram	9849903896	P.Gannavaram Mandal
68	Tahsildar, Ravulapalem	Tahsildar's Office, Ravulapalem	9849903895	Ravulapalem Mandal
69	Tahsildar, K. Gangavaram (Pamarru)	Tahsildar's Office, K.Gangavaram(Pamarru)	8008803197	K.Gangavaram Mandal
70	Tahsildar, Kapileswarapuram	Tahsildar's Office, Kapileswarapuram	8008803196	Kapileswarapuram Mandal
71	Tahsildar, Mandapeta	Tahsildar's Office, Mandapeta	9849903903	Mandapeta Mandal
72	Tahsildar, Ramachandrapuram	Tahsildar' s Office, Ramachandrapuram	9849903904	Ramachandrapuram Mandal
73	Tahsildar, Rayavaram	Tahsildar's Office, Rayavaram	9849903905	Rayavaram Mandal
74	Tahsildar, Addateegala	Tahsildar's Office, Addateegala	8330969052	Addateegala Mandal
75	Tahsildar, Devipatnam	Tahsildar's Office, Devipatnam	9640588148	Devipatnam Mandal
76	Tahsildar, Gangavaram	Tahsildar's Office, Gangavaram	7901286817	Gangavaram Mandal
77	Tahsildar, Maredumilli	Tahsildar's Office, Maredumilli	9959086952	Maredumilli Mandal
78	Tahsildar, Rajavommangi	Tahsildar's Office, Rajavommangi	7688833328	Rajavommangi Mandal
79	Tahsildar, Rampachodavaram	Tahsildar's Office, Rampachodavaram	9492631832	Rampachodavaram Mandal
80	Tahsildar, Y.Ramavaram	Tahsildar's Office, Y.Ramavaram	6305006949	Y.Ramavaram Mandal
81	Tahsildar, Chintoor	Tahsildar's Office, Chintoor	9494485583	Chintoor Mandal
82	Tahsildar, Kunavaram	Tahsildar's Office, Kunavaram	7331179060	Kunavaram Mandal
83	Tahsildar, VR Puram	Tahsildar 's Office, VR Puram	7331179068	V.R.Puram Mandal
84	Tahsildar, Yetapaka	Tahsilda r's Office, Yetapaka	6304241316	Yeta paka Mandal
85	Tahsildar, Akividu	Tahsilda r's Office, Akividu	9491041467	Akividu Mandal
86	Tahsildar, Bhimavaram	Tahsildar's Office, Bhimavaram	9491041460	Bhimavaram Mandal
87	Tahsildar, Ganapavaram	Tahsildar's Office, Ganapavaram	9491041450	Ganapavaram Mandal
88	Tahsildar, Kalla	Tahsildar's Office, Kalla	9491041456	Kalla Mandal
89	Tahsildar, Palakoderu	Tahsildar's Office, Palakoderu	9491041457	Palakoderu Mandal
90	Tahsildar, Undi	Tahsildar's Office, Undi	9491041459	Undi Mandal
91	Tahsildar, Veeravasaram	Tahsildar's Office, Veeravasaram	9491041458	Veeravasaram Mandal
92	Tahsildar, Achanta	Tahsildar's Office, Achanta	7702279299	Achanta Mandal
93	Tahsildar, Mogaltur	Tahsildar's Office, Mogaltur	9491041466	Mogaltur Mandal
94	Tahsildar, Narasapuram	Tahsilda r's Office, Narasapuram	9491041465	Narsapuram Mandal
95	Tahsildar, Palacole	Tahsildar's Office, Palacole	9491041464	Palacole Mandal
96	Tahsildar, Penugonda	Tahsildar's Office, Penugonda	9491041472	Penugonda Mandal
97	Tahsildar, Penumantra	Tahsildar's Off ice, Penumantra	9491041475	Penumantra Mandal
98	Tahsildar, Poduru	Tahsildar's Office, Poduru	9491041462	Poduru Mandal
99	Tahsildar, Elamanchili	Tahsilda r's Office, Elamanchili	9491041463	Yelamanchili Mandal
100	Tahsildar, Tadepalligudem	Tahsildar's Office, Tadepalligudem	9491041442	Tadepalligudem Mandal
101	Tahsildar, Tanuku	Tahsildar's Office, Tanuku	9491041477	Tanuku Mandal
102	Tahsildar, Attili	Tahsildar's Office, Attili	7993948739	Attili Mandal
103	Tahsildar, Iragavaram	Tahsildar's Office, Iragavaram	9491041476	Iragavaram Mandal
104	Tahsildar, Pentapadu	Tahsildar' s Office, Pentapadu	8121341447	Pentapadu Mandal
105	Tahsildar, Bhimadole	Tahsildar's Office, Bhimadole	9491041441	Bhimadole Mandal
106	Tahsildar, Denduluru	Tahsildar's Office, Denduluru	9491041449	Denduluru Mandal
107	Tahsildar, Eluru Rural	Tahsildar' s Office, Eluru Rural	9491041432	Eluru Rural Mandal
108	Tahsildar, Eluru Town	Tahsildar's Office, Eluru Town	9491041440	Eluru Town Mandal
109	Tahsildar, Nidamarru	Tahsildar's Office, Nidamarru	9491041453	Nidamarru Mandal
110	Tahsildar, Pedapadu	Tahsildar's Office, Pedapadu	9491041444	Pedapadu Mandal
111	Tahsildar, Pedavegi	Tahsildar's Office, Pedavegi	9491041445	Pedavegi Mandal
112	Tahsildar, Unguturu	Tahsildar's Office, Unguturu	9491041448	Unguturu Mandal
113	Tahsildar, Buttayagudem	Tahsildar's Office, Buttayagudem	9491041482	Buttayagudem Mandal
114	Tahsildar, Dwaraka Tirumala	Tahsildar's Office, Dwaraka Tirumala	9491041446	Dwaraka Tirumala Mandal
115	Tahsildar, Jangareddigudem	Tahsildar's Office, Jangareddigudem	9491041480	Jangareddigudem Mandal
116	Tahsildar, Jeelugumilli	Tahsildar's Office, Jeelugumilli	9491041485	Jeelugumilli Mandal
117	Tahsildar, Kamavarapukota	Tahsildar's Office, Kamavarapukota	9491041455	Kamavarapukota Mandal
118	Tahsildar, Koyyalagudem	Tahsildar's Office, Koyyalagudem	9491041481	Koyyalagudem Mandal
119	Tahsildar, Kukunoor	Tahsildar's Office, Kukunoor	9492362623	Kukunoor Mandal
120	Tahsildar, Polavaram	Tahsildar's Office, Polavaram	9491041483	Polavaram Mandal
121	Tahsildar, T.Narsapuram	Tahsilda r's Office, T.Narsapuram	9491041454	T. Narsapuram Mandal
122	Tahsildar, Velairpadu	Tahsildar's Office, Velairpadu	9492360603	Velairpadu Mandal
123	Tahsildar, Chintalapudi	Tahsildar's Office, Chintalapudi	9491041443	Chintalapudi Mandal
124	Tahsildar, Lingampalem	Tahsildar's Office, Lingampalem	9491041452	Lingampalem Mandal

DESIGNATED OFFICERS

I) (i) Revenue Divisional Officer, Chinturu of Alluri Seetharamaraju District, (ii) Revenue Divisional Officer, Kothapeta of Dr.B.R.Ambedkar Konaseema District & (iii) Revenue Divisional Officer, Tadepalligudem of West Godavari District.,

II) All Muncipal Commissioners of Corporations, Municipalities and Nagar Panchayats of Erst-while East and West Godavari Districts.

III) All Mandal Parishad Development Officers of Erst-while East and West Godavari Districts.

IV) All Mandal Educational Officers of Erst-while East and West Godavari Districts and all Deputy Inspector of Schools of Erst-while East and West Godavari Districts

SECOND SCHEDULE

FORM-18 నమూనా–18

(See Rule 31) (31ప నియమం చూడండి)

ELECTION COMMISSION OF INDIA భారత ఎన్నికల సంఘం

Claim for inclusion of name in the Electoral roll for a Graduates' Constituency

పట్టభద్రుల నియోజకవర్గ ఓటర్ల జాబితాలో పేరు నమోదు కొరకు దరఖాస్తు

To

The Electoral Registration Officer, (Graduates) Constituency

ఓటరు నమోదు అధికారి గారికి.....(పట్టభద్రుల) నియోజకవర్గం

SPACE FOR PASTING ONE RECENT UNSIGNED PASSPORT SIZE PHOTOGRAPH SIZE (4.5 CM x 3.5 CM) SHOWING FRONTAL VIEW OF FULL FACE WITH THIS BOX
పూర్తి ముఖము కనిపించే విధంగా (4.5 సెం.మీ. x 3.5 సెం.మీ.) ఇటీవల పాస్‌పోర్ట్ సైజు ఫోటో ఒకదానిని అతికింపుము.

Sir,

I request that my name be registered in the electoral roll for the above (Graduates) Constituency

నా పేరును.....

(పట్టభద్రుల) నియోజకవర్గం ఓటర్ల జాబితాలో నమోదు చేయవలసినదిగా కోరుచున్నాను.

1. The particulars are: / వివరాలు:-

Full Name
పూర్తి పేరు

Father's/Mother's/Husband's Name (in full)
తండ్రి/తల్లి/భర్త పేరు (పూర్తిగా)

Qualification అర్హత..... Sex

Occupation వృత్తి..... లింగం.....

House address (Place of ordinary residence) ఇంటి చిరునామా (సాధారణ నివాస ప్రదేశం)

House/Building/Apartment No. గృహం/భవనం/అపార్ట్‌మెంట్ నెంబరు:	Street/Mohalla వీధి/మొహల్లా
Town/Village పట్టణం/గ్రామం	Post Office పోస్టాఫీసు
Police Station/Tahsil/Taluqa/Mouza పోలీసు స్టేషను/తహశీల్/తాలూకా/మౌజా	
District జిల్లా	State రాష్ట్రం

Age పయసు..... Years సంపత్సరాలు Months నెలలు Date of Birth పుట్టినతేది D D / M M / Y Y Y Y

Disability (if any): (Tick appropriate box) (Optional Field) వైకల్యం (ఉంటే): (సముచిత గడిని టిక్ చేయండి) (ఐచ్ఛిక అంశం)

Visual impairment దృష్టిలోపం | Speech & Hearing Disability మూగ & వినికిడి వైకల్యం | Locomotar Disability లోకో మోటార్ వైకల్యం | Other ఇతరములు

Whether registered as an elector for any assembly constituency.....

If yes, the mention the following

ఏ శాసనసభ నియోజకవర్గంలోనైనా ఓటరుగా నమోదు చేయబడినారా అవును అయితే ఈ క్రింది వాటిని తెలపండి.....

(a) Number and Name of the Assembly Constituency .....

(ఎ) శాసనసభ నియోజకవర్గం నెంబరు మరియు పేరు

(b) Part/Polling Station No. (if known) .....

(బి) భాగం/పోలింగు స్టేషను నెం. (తెలిస్తే)

(c) Date of Birth D D / M M / Y Y Y Y

(సి) పుట్టిన తేది

(d) EPIC Number (if any) .....

(డి) ఓటరు ఫొటో గుర్తింపు కార్డు నెంబరు (ఏదైనా)

Aadhaar Details (Please tick the appropriate box)

ఆధార్ వివరాలు (దయచేసి తగిన గడిని టిక్ చేయండి)

(a) (ఎ) ☐ Aadhaar Number ఆధార్ సంఖ్య

or

(b) (బి) ☐ I am not able to furnish my Aadhaar Number because i don't have Aadhaar Number
నాకు ఆధార్ సంఖ్య లేనందున నా ఆధార్ సంఖ్యను సమకూర్చలేకపోతున్నాను

Contact Number: సంప్రదించు ఫోన్ నెంబరు

Mobile NO. (optional) (1) మొబైల్.....

Landline (2) ల్యాండ్ లైన్.....

Email Id (if any) ఇ-మెయిల్ ఐడి (ఏదైనా).....

2. *I am a Graduate of the..... University having passed the Degree/Diploma Examination in the year.....
నేను.....సంవత్సరంలో డిగ్రీ/డిప్లొమా పరీక్షలో ఉత్తీర్ణత సాధించినందున..... విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రుడనైతిని.

OR/లేదా

* I am in possession of a Diploma/Certificate in..... which is qualification equivalent to that of a Graduate University in India having passed the Examination for the Diploma/Certificate in the year.....
నేను భారతదేశంలో విశ్వవిద్యాలయపు ఒక గ్రాడ్యుయేట్ అర్హతకు సమానమైన..... డిప్లొమా/సర్టిఫికెట్‌ను కలిగివున్నాను ..... సంవత్సరంలో జరిగిన పరీక్షలో ఉత్తీర్ణుడనైతిని.

3. In support of my claim as being a Graduate in possession of the above Dioploma/Certificate. I submit herewith.....
పట్టభద్రునిగా ఉండటం/ పై డిప్లొమా/ సర్టిఫికెట్‌ను కలిగి ఉన్ననే నా క్లయింటుకు ముద్దతుగా ఈ క్రింది వాటిని సమర్పిస్తున్నాను.

4. ** My Name has not been included in the electoral roll for this or any other Graduates' Constituency
నా పేరు ఈ పట్టభద్రుల నియోజకవర్గం లేదా మరే ఇతర పట్టభద్రుల నియోజకవర్గంలో చేర్చబడియుండలేదు

OR/లేదా

**My name has been included in the electoral roll for the..... Graduate's Constituency under the address given below and i request that it be deleted from that roll:-
ఈ క్రింద పేర్కొన్న చిరునామాలోని..... పట్టభద్రుల నియోజకవర్గం ఓటర్ల జాబితాలో నా పేరు నమోదయింది అందువల్ల ఆ జాబితా నుండి తొలగించబడినదిగా కోరుచున్నాను.

5. I declare that i am a citizen of India and that all the particulars given above are true to the best of my knowledge and belief
నేను భారతదేశ పౌరుడినని మరియు పైన తెలిపిన వివరాలు నాకు తెలిసినంత వరకు నా విశ్వాసం మేరకు వాస్తవమని ధ్రువీకరిస్తున్నాను.

Place.....
స్థలము

Date.....
తేది

Signature of Claimant
క్లైయిందారుని సంతకం

(మిగతా 8వ పేజీలో)

(c) eenadu

ఏపీ టైలర్స్ సమాఖ్య ఏర్పాటుకు తీర్మానం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: రాజమహేంద్రవరం అన్నపూర్ణమ్మపేట నాయీ బ్రాహ్మణ అసోసియేషన్ హాల్లో ఏపీ టైలర్స్ సొసైటీల సమాఖ్య సమావేశం ఆదివారం జరిగింది. వివిధ జిల్లాలకు చెందిన పలువురు ప్రతినిధులు హాజరై రాష్ట్ర నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా పోగులపల్లి మల్లికార్జునరావు (ఒంగోలు), కార్యదర్శిగా డి.ఎన్.ఎస్.సుబ్రహ్మణ్యం(కాకినాడ), కోశాధికారిగా బసవ దుర్గారావు(విజయవాడ)లను ఎన్నుకున్నారు. మిగిలిన కార్యవర్గ సభ్యులను త్వరలోనే ఎన్నుకోవడం జరుగుతుందని, ఫెడరేషన్ ఏర్పాటు కోసం సమావేశంలో పలు తీర్మానాలు చేసినట్లు సభ్యులు చెప్పారు. తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసే విధంగా నాయకత్వం పనిచేస్తుందన్నారు. ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా 206 సొసైటీ సభ్యులు హాజరయ్యారు.

6వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ఆధునిక వైద్యం పేదలకు సైతం అందుబాటులోకి తీసుకువచ్చి అందరి మన్ననలు చూరగొన్న నిస్వార్థ సేవాతత్పరులు

Dr. పరిమి నాగసత్యప్రసాద్ గారు స్థాపించిన

స్వామి వైద్యాలయ నేటికి 6 వసంతాలు

పూర్తిచేసుకున్న శుభసందర్భంగా వారికివే మా హృదయపూర్వక వార్షికోత్సవ శుభాకాంక్షలు.

SWAMI VAIDYALAYA NEURO SUPER SPECIALITY

స్వామి వైద్యాలయ

న్యూరో & సూపర్ స్పెషాలిటీ హాస్పటల్

డా॥ పరిమి నాగ సత్య ప్రసాద్

MD (జనరల్ మెడిసిన్), D.M (న్యూరాలజీ) కన్సల్టెంట్ న్యూరోఫిజీషియన్,

పాత సోమాలమ్మ గుడి రోడ్, RTC కాంప్లెక్స్ దగ్గర, రాజమహేంద్రవరం, సెల్: 99665 91177, 94934 51177

బొప్పన బుల్లిరాజు హుకుంపేట

చెరుకూరి భాస్కరరావు (బాసిబాబు), బొమ్మూరు

భావితరాల చదువుకు సైకిల్‌పై సాహసయాత్ర

205 రోజుల్లో 15 రాష్ట్రాలు..

న్యూస్‌టుడే, శ్యామలా సెంటర్

కృత్రిమ మేధ, సాంకేతికతలో వస్తున్న మార్పులతో ఒవైపు దేశం దూసుకుపోతుంటే.. మరోవైపు పేదరికం వెక్కిరిస్తోంది. అభివృద్ధి కొంతమందికే పరిమితం అవుతోంది. పేదల జీవితాల్లో మార్పు తీసుకురావాల్సిన రాజకీయ నాయకులు హామీల పేరుతో మోసం చేస్తున్నారు. అమాయకత్వం అనే అంధకారంలోనే ఉంచేస్తున్నారు. దీనికి చదువే పరిష్కారం అని నమ్మాడు ఆ యువకుడు. అందుకోసం సైకిల్ యాత్ర మొదలు పెట్టారు. ఆ విశేషాలు 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారు.

మధ్యప్రదేశ్ కరైరా తహసీల్ ప్రాంతానికి చెందిన ప్రశాంత్ కొన్నేళ్లు మీడియా రంగంలో పనిచేశారు. ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులను నమ్మి మంచి, చెడు తెలుసుకోకుండా అమాయకంగా ఓటేసిన నిరక్షరాసులను చూసి జాలి పడ్డారు. పేదరికంతో బాల్యం నుంచే కష్టపడుతున్న చిన్నారులను చూసి చలించిపోయారు. వారికోసం ఏదైనా చేయాలని సంకల్పించుకున్నారు. ఈ ఏడాది మార్చి 8న దిల్లీలో సైకిల్ యాత్ర ప్రారంభించారు. 205 రోజుల్లో 15 రాష్ట్రాల్లో 1,845 కి.మీ.లు ప్రయాణించారు. హరియాణా, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గోవా, కర్ణాటక, కేరళ తమిళనాడు, తెలంగాణ తదితర రాష్ట్రాల మీదుగా రాజమహేంద్రవరం చేరుకున్నారు. ఇక్కడి నుంచి ఒడిశా, ఛత్తీస్‌గఢ్, కోల్‌కతా, డార్జిలింగ్, బీహార్, యూపీ, పంజాబ్, జమ్ము కశ్మీర్, లద్దాక్, సిమ్లా, హిమాచల్‌ప్రదేశ్ మీదుగా దిల్లీ చేరుకుని యాత్ర ముగిస్తారు.

మార్పే లక్ష్యం..

తన ప్రయాణంలో.. పని చేస్తున్న పిల్లలు కనిపిస్తే చదువుకోవాలని చెప్తారు. వారి తల్లిదండ్రులతో మాట్లాడతారు. బడి, గుడి, పార్కులు అని తేడా లేకుండా అందర్నీ ఒక దగ్గర కూర్చోబెట్టి వివిధ మాధ్యమాల ద్వారా అవగాహన కల్పిస్తారు. చదువుకోకపోతే ఏం నష్టపోతాం, ఎలాంటి కష్టాలు ఎదురవుతాయో వివరిస్తారు. పల్లెల్లోని పాఠశాలలకు వెళ్లి, చదువు ప్రయోజనాలు చెప్తారు. కొంతమంది వింటారు, మరికొంత మంది వినరు. పైగా విమర్శిస్తారు. అయినా తన ప్రయాణం ఆగదని అంటారు ప్రశాంత్. వీలైనంతమందిలో మార్పు తేవడమే తన లక్ష్యం అంటారు.

ఎన్నో సవాళ్లు..

ఈ ప్రయాణం మరీ సాఫీగా సాగట్లేదు. హిందీ, ఆంగ్లంలో చెబుతాను. ఎక్కడా భాష సమస్య రాలేదు కానీ, కర్ణాటకలో వచ్చింది. దానికి తోడు వర్షాలు. విజయవాడలో వరదల కారణంగా పిల్లల్ని కలుసుకోవడం కష్టమైంది. సైకిల్, దుప్పట్లు, గాలియంత్రం మాత్రమే తెచ్చుకున్నా. రాత్రిపూట గుడులు, ఆశ్రమాల్లో తల దాచుకుంటున్నా. 2025 మార్చి నాటికి 21 వేల కి.మీ. ప్రయాణించాలనేది నా ధ్యేయం.

- ప్రశాంత్

తప్పుడు ధ్రువపత్రాలతో ఆడించారు

తూ.గో.జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం ప్రతినిధుల ఆరోపణ

రామచంద్రపురం, న్యూస్‌టుడే: బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షుడు టి.చెంగల్రాయనాయుడు, ప్రధాన కార్యదర్శి గన్నమని చక్రవర్తి తమ స్వార్థ ప్రయోజనాలకు బాస్కెట్‌బాల్ క్రీడాకారుల జీవితాలను నాశనం చేస్తున్నారని అదే సంఘానికి(రి.నెం.1299/94) చెందిన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, రామచంద్రపురం మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ కనకాల వెంకటేశ్వరరావు, కోశాధికారి ఎన్‌వీవీ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు ఎం.సత్యనారాయణ, వి.పురుషోత్తమరావు, అసోసియేట్ సెక్రటరీ బి.కృష్ణారావు ఆరోపించారు. రామచంద్రపురంలోని సమావేశంలో వారు మాట్లాడారు. వెల్ల, తాళ్లపాలెం సచివాలయాల అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి నకిలీ వయసు ధ్రువీకరణ పత్రాలతో 17 మంది క్రీడాకారులను ఆడించారన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు సేకరించి.. రాష్ట్ర క్రీడా మండలి వైస్ ఛైర్మన్ అండ్ ఎండీ, అధ్యక్ష, కార్యదర్శులకు 2019, 2020లో పలుమార్లు రిజిస్టర్ పోస్టు ద్వారా ఫిర్యాదు చేసినా రాష్ట్ర సంఘం ఛైర్మన్, రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయిరెడ్డి మద్దతు ఉండటంతో శాప్ చర్యలు తీసుకోలేదన్నారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించగా 20 మందికి షోకాజ్ నోటీసులు ఇచ్చిందన్నారు. 2022 డిసెంబరులో జరిగిన జూనియర్ నేషనల్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే రాష్ట్ర బాలుర జట్టుకు అనర్హులను ఎంపిక చేశారంటూ కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. అర్హులకు అవకాశం ఇవ్వాలని ఉత్తర్వు ఇచ్చిందన్నారు. జిల్లా సంఘం అమలాపురంలో 2018 ఏప్రిల్ 15న నిర్వహించిన నాలుగో అంతర్ జిల్లాల జూనియర్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌కు శాప్ ముందస్తుగా ఇచ్చిన రూ.1.25 లక్షలను చక్రవర్తి డ్రా చేశారని ఆరోపించారు. 2022-23లో రాష్ట్ర సంఘం ద్వారా జాతీయ స్థాయి పోటీల్లో క్రీడాకారులు పొందిన ధ్రువపత్రాలు స్పోర్ట్స్ కోటాకు వర్తించవన్నారు.

అవన్నీ అవాస్తవాలు: ఈ ఆరోపణలపై రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి గన్నమని చక్రవర్తిని వివరణ కోరగా, అవన్నీ తప్పుడు ఆరోపణలన్నారు. రాష్ట్ర సంఘం దృష్టికి తీసుకెళ్లి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఆరోగ్యానికి క్రీడలు దోహదం: ఎమ్మెల్సీ ఐవీ

బ్యాటింగ్ చేస్తున్న డీఎస్ఈఓ వాసుదేవరావు

షాట్‌పుట్ విసురుతున్న ఎమ్మెల్సీ ఐవీ రావు

శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే: యూటీఎఫ్ 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాజమహేంద్రవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన టీచర్స్ ఒలింపిక్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆరోగ్యానికి, ఆనందానికి క్రీడలు దోహదపడతాయన్నారు. జాతీయ జెండాను యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణకుమారి ఎగురవేశారు. తొలుత 19 మండలాల నుంచి వచ్చిన యూటీఎఫ్ ఉపాధ్యాయులు మార్చ్‌ఫాస్ట్ చేసి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఐవీరావు షాట్ పుట్ విసరగా డీఎస్ఈఓ కె.వాసుదేవరావు క్రికెట్ ఆడుతూ ఉపాధ్యాయులను ఉత్సాహపరిచారు. క్రీడాపోటీల్లో విజేతలు వచ్చేనెల రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.జయకర్, ఎ.షరీఫ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీడీలు ఏవీడీ ప్రసాద్, నాగరాజు, వీరబాబు, యూటీఎఫ్ జిల్లా కోశాధికారి ఈవీ ప్రసాద్, మహిళా సభ్యురాలు విజయగౌరి, జిల్లా కార్యదర్శి ఇ.శ్రీమణి, ఎన్.రవిబాబు, దయానిధి తదితరులు పాల్గొన్నారు.

కుంచె.. అందాలు రంగురించె..



వివిధ రాష్ట్రాల సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ కాకినాడకు చెందిన రజని వేసిన చిత్రం

చూడచక్కని జంట శ్యామ్‌సుందర్ (కాకినాడ)

ప్రకృతి రమణీయత.. పల్లె పడుచు అందాలు.. గ్రామీణుల జీవన సౌందర్యం.. సంస్కృతి, సంప్రదాయాలను ఆ కళాకారులు చిత్రాల ద్వారా మనోహరంగా ఆవిష్కరించారు. ఒక్కో చిత్రం చూస్తుంటే.. ఆ అంశానికి సంబంధించిన విషయాలు దృశ్య రూపంలో కళ్ల ముందు ఆవిష్కృతమవుతాయి. అలాంటి పదుల సంఖ్యలో చిత్ర రాజాలు ఒకే చోట కొలువుదీరాయి. వీక్షకులకు కనువిందు చేశాయి. క్రియేటివ్ హార్ట్స్ అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం కాకినాడ ఎల్‌బీ.నగర్‌లోని ఓ పాఠశాల ఆడిటోరియంలో ఆకొండి అంజి జాతీయ స్థాయి చిత్ర కళా ప్రదర్శన ఏర్పాటు చేశారు. వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారులు సహజ రంగులు, ప్రకృతిలో లభించే ఆకులు, కూరగాయలు, అగ్రి, వాటర్ కలర్స్ తోపాటు, పేపర్ ఆర్ట్‌తో చేసిన చిత్రాలను ప్రదర్శించారు. సహజమైన రంగులతో ప్రకృతి చిత్రాలను కాన్వాసుపై సృష్టించిన తీరు ఆకట్టుకుంది.

ప్రదర్శనలో చిత్రాలను ఆసక్తిగా తిలకిస్తున్న బాలిక

- న్యూస్‌టుడే, గాంధీనగర్(కాకినాడ)

కించపరిచేలా జగన్ వ్యాఖ్యలు: సోము వీర్రాజు

గోపూజ చేస్తున్న సోము వీర్రాజు, నాయకులు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం ప్రపంచ ప్రసిద్ధమని.. హిందూ ధార్మిక భావన కించపర్చే భాషను వాడటం మంచిది కాదని భాజపా జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు అన్నారు. కొవ్వూరులోని సుందర గోవిందుని ఆలయంలో రాష్ట్ర కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షుడు పిక్కి నాగేంద్ర ఆధ్వర్యంలో వీర్రాజు, జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు ఆదివారం గోపూజలు చేశారు. అనంతరం వీర్రాజు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇదేమి భారతదేశం, ఇదేమి హిందుత్వం అనడం అత్యంత హేయమని, వాటిని భాజపా ఖండిస్తోందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి, వైకాపా నాయకులు తమ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలన్నారు. సంప్రదాయాన్ని గౌరవిస్తూ జగన్ ఎందుకు డిక్లరేషన్ ఇవ్వలేదన్నారు. స్వచ్ఛమైన నెయ్యి అంత తక్కువ ధరకు ఎలా దొరుకుతుందని, ప్రభుత్వంతో పాటు హిందూ ధార్మిక పెద్దలు చర్చలు జరపాలన్నారు. కల్తీ నెయ్యిపై నిశిత శోధన జరగాలన్నారు. పిల్లల మర్రి మురళీకృష్ణ, మాట్ల ఆంజనేయులు, టి.విజయవాణి, ఎం.రామచంద్రరావు, పెరుగు పోతురాజు, కరుటూరి జగన్, సాయిరాజు, గండ్రోతు పవన్, మణికంఠ, పోణంగి పవన్ తదితరులు పాల్గొన్నారు.

తపాలాశాఖ ఉత్తరాల పోటీ

దేవీచౌక్, న్యూస్‌టుడే: ప్రజల్లో స్టాంపుల సేకరణ(ఫిలాటలీ) అభిరుచిని పెంపొందించేందుకు భారతీయ తపాలా శాఖ ఉత్తరాల పోటీ నిర్వహించనున్నట్లు రాజమహేంద్రవరం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ శేషారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 సంవత్సరాల లోపు, పైబడిన వర్గాలుగా ఈ పోటీలు జరుగుతాయన్నారు. ఆసక్తిగల వారు 'ది జాయ్ ఆఫ్ రైటింగ్ ఇంపార్టెన్స్ ఆఫ్ లెటర్ ఇన్ డిజిటల్ ఏజ్' శీర్షికతో డిసెంబరు 14 లోగా సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్ రాజమహేంద్రవరం పోస్టల్ డివిజన్, రాజమహేంద్రవరం-533101 చిరునామాకు తమ ఉత్తరాలను పంపాలని కోరారు.

2న అండర్-9 చదరంగం పోటీలు

శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే: అక్టోబరు 2న అండర్-9 బాలబాలికల చదరంగం పోటీలు రాజమహేంద్రవరం గౌతమి స్మార్ట్ స్కూల్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా చదరంగం సంఘం కార్యదర్శి జీవీ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 1-1-2015 తర్వాత జన్మించిన వారు అర్హులన్నారు. విజేతలు విజయనగరంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు.

వాగులో ఫొటో షూట్.. విద్యార్థి గల్లంతు

సీతానగరం, న్యూస్‌టుడే: పదో తరగతి చదువుతున్న నలుగురు స్నేహితులు సెలవు రోజును సరదాగా గడపాలని బైకిలపై ఫొటో షూట్‌కు వెళ్లారు. ప్రమాదవశాత్తు ఒక విద్యార్థి ఫొటో షూట్‌లో ఉండగానే నీటిలో మునిగిపోయి గల్లంతు అయ్యాడు. కుటుంబ సభ్యులు, ఎస్సై డి.రామ్‌కుమార్ అందించిన వివరాలిలా ఉన్నాయి. సీతానగరం గ్రామానికి చెందిన వెలుగుబండి వినయ్(15) రఘుదేవపురంలోని ఒక ప్రైవేటు పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. అదే పాఠశాలకు చెందిన మరో ముగ్గురు స్నేహితులతో కలిసి ఆదివారం సెలవు రోజును ఫొటో షూట్ కోసం కోటి, నల్లాండ మధ్య ఉన్న కొండ గోదావరి ప్రాంతం పేరంటలమ్మ ఆలయానికి ద్విచక్రవాహనాలపై వెళ్లారు. అక్కడే ప్రవహించే లోతైన వాగు వద్ద ఆగి కాసేపు ఫొటోలు తీసుకుంటుండగా ప్రమాదవశాత్తు వినయ్ మునిగిపోయాడు. మిగతా ముగ్గురు ఒడ్డునే ఉండడంతో ప్రాణాపాయం తప్పింది. ఆ సమయంలో ఆ ప్రాంతంలో ఎవరు లేకపోవడంతో మిగతా ముగ్గురు విద్యార్థులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. రాత్రి 8.30 గంటల సమయం వరకు వాగులో గాలింపు చర్యలు చేపట్టినా వినయ్ ఆచూకీ లభించలేదు. ఆ ప్రాంతమంతా చీకటిగా ఉండడంతో గాలింపు చర్యలకు ఇబ్బందిగా మారింది.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	12,000
పాతకాయ: గండేరా	17,500
గటగట	15,500
కొత్తకాయ: గండేరా	16,500
గటగట	14,500
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	16,000-17,000
కొత్త (పచ్చి) కాయ	15,000-17,500
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	3,750
కిలో	260

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లలో	
ఫారంరేటు	116-00
రిటైల్ లైవ్	138-00
డ్రెస్డ్	200-00
స్కిన్‌లెస్	228-00

92.7 FM Rajamahendravaram

ఈ FM 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 91699 22299.

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

నిడదవోలు, గాంధీనగర్ లయన్స్ కంటి ఆసుపత్రి రోడ్ సూర్య రెసిడెన్సీ నందు డబుల్ బెడ్‌రూం ఫ్లాట్ E/F, 1st Floor అమ్మకమునకు కలదు. Contact No.94410 37735.

JOBS

హైదరాబాద్ స్టార్ హోటల్స్ మల్టీప్లెక్స్ సినిమా థియేటర్లలో బాయ్స్ & గర్ల్స్ కావలెను. రూమ్, ఫుడ్ బస్ పాస్ ఫ్రీ. శాలరీ: 16000-25000. Ph: 9550110629, 8466882075.

VISA ఉన్న ఆయా (Age 40 సం॥ - 50 సం॥) కావలెను. అమెరికాలోని అట్లాంటలో పనిచేయుటకు బాదర బందీలేని వారు కావలెను. 93464 41024.

రాజమండ్రిలో ప్రముఖ ఫైనాన్స్ కంపెనీలో పనిచేయుటకు ★ రికవరీ మేనేజర్స్ కావలెను. జీతం: 18,000/- + TA - DA ఇవ్వబడును. ఆదివారం కూడా ఆఫ్ Day పర్మ్ చెయ్యాలి. ✆ 81870 83218.

కాకినాడ Foton Doors కంపెనీ నందు పనిచేయుటకు Marketing Executives (M) కావలెను. టూ వీలర్ తప్పనిసరి. Contact: 88826 56789.

హరేకృష్ణ హోంకేర్ విజయవాడ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18k. ✆ 96405 28899, 96406 48899.

Hyd లో 24 గం॥ శ్రీమంతుల ఇళ్లలో పనిచేయుటకు Exp. బ్యాచ్‌లర్ కపుల్స్ కా॥ భర్త, మగ పేషెంట్‌కి సేవ. భార్య ఇంటి, వంటపనికి (30-40 సం॥), జీ: 28-32 వేలు+ రూం ఫ్రీ. ✆ 9849053822.

త్రిక్షేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటి పిల్లలను చూసుకొనుటకు పర్మనెంట్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం. 18 K. ✆ 85209 80099, 85208 74499.

CATERING

రాయపూర్ (ఛత్తీస్‌ఘడ్) ఊరులో క్లౌడ్ కిచెన్‌లో తెలుగు వెజ్ వంటలు చేయడానికి ఒక అనుభవశాలియైన కుక్ కావాలి. జీతము వంట నైపుణ్యాన్ని బట్టి. సంప్రదించండి - 94425203443.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-35 పైగా

అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(6వ పేజీ తరువాయి)

NOTE: Any Person who makes a statement or declaration which is false and which the either knows or believes to be false or does not believe to be true is punishable under section 31 of the Representation of the People Act, 1950

గమనిక: ఎవరైనా వ్యక్తి తెలిసి లేదా అబద్ధమని విశ్వసించినా లేదా వాస్తవం కాదని నమ్మి తప్పుడు డిక్లరేషన్ లేదా ప్రకటన ఇచ్చినట్లయితే, ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950 లోని 31వ విభాగం క్రింద శిక్షార్హుడు

*Strike off the paragraph not applicable
వర్తించని పేరాగ్రాఫ్‌ను కొట్టివేయండి

**Strike off the inappropriate alternative
అనవసర ప్రత్యామ్నాయాన్ని కొట్టివేయండి

Intimation of action taken తీసుకున్న చర్య వివరాలు

The application in Form 18 of Shri/Smt/Kumari.....
address..... has been
శ్రీ/శ్రీమతి/కుమారి..... చిరునామా..... నమూనా-18లో దాఖలు చేసిన దరఖాస్తును
(a) accepted and the name of Shri/Smt/Kumari..... has been registered
at Serial No..... in Part No.....
(ఎ) అంగీకరించి శ్రీ/శ్రీమతి/కుమారి.....పేరును..... భాగం.....
వరుస..... నెంబరులో నమోదు చేయడమైనది
(b) rejected for the reason.....
(బి)..... కారణం వల్ల తిరస్కరించడమైనది

Date.....
తేదీ:

Electoral Registration Officer ఓటర్ల నమోదు అధికారి
(Address) (చిరునామా)

.....

.....

.....(Perforation) వరుసగా రంధ్రాలు చేయాలి.....

Receipt for Application దరఖాస్తుకు రశీదు

Received the application in Form 18 of Shri/Smt/Kumari *.....
address*.....
శ్రీ/శ్రీమతి/కుమారి..... చిరునామా.....
నుండి నమూనా-18లో దాఖలు చేసిన దరఖాస్తు అందింది.

Date .....
తేదీ:

Electoral Registration Officer ఓటర్ల నమోదు అధికారి
(Address) (చిరునామా)

.....

.....

*To be filled in by the applicant
దరఖాస్తుదారు పూరించాలి

THIRD SCHEDULE

FORMAT

Certificate issued to a Graduate employee by the Gazetted head of office regarding his educational qualification

Certified on the basis of entries in Government records in my custody that Shri / Kumari / Smt. _____ (here give name in full) Son / Daughter / Wife of _____ who is employed in this office as_____ has passed _____ (Here mention the particulars of the degree / diploma examination) from _____ (Here mention the name of the University/Board) in the year_____

Place: _____
Date : _____

(Signature of Head of Office)
(To be signed by a Gazetted Officer)

SCHEDULE

S.No.	Activities	Period/Date
1	Issued of Public Notice under Rule 31(3) of the Registration of Electors rules, 1960	30-09-2024 (Monday)
2	First re-publication of notice in Newspapers under Rule 31(4) of the Registration Electors Rules, 1960	16-10-2024 (Wednesday)
3	Second re-publication of notice in Newspapers under Rule 31(4) of the Registraion of Electors Rules, 1960	25-10-2024 (Friday)
4	Last date of receipt of appliccations in Form-18 or 19 as the case may be	06-11-2024 (Wednesday)
5	Period for the preparation of manuscripts and printing of Draft Electoral Rolls	20-11-2024 (Wednesday)
6	Draft Publication of Electoral Rolls	23-11-2024 (Saturday)
7	Period of filing of claims and objections	23-11-2024 (Saturday) to 09-12-2024 (Monday)
8	Date by which the claims and objections shall be disposed of and supplements be prepared and printed	25-12-2024 (Wednesday)
9	Final publication of Electorl Rolls	30-12-2024 (Monday)

Sd/ Electoral Registration Officer

East-West Godavari Graduates Constituency &
District Revenue Officer, Kakinada District, Kakinada

(c) eenadu

రాజమహేంద్రవరం

బీఎంపీ సంఘ సమావేశం

ఏవీఏ రోడ్డు: ది ఎ.పి.స్టేట్ బేసిక్ మెడికల్ ప్రాక్టిషనర్స్ అసోసియేషన్ రాజమహేంద్రవరం గ్రామీణ మండలశాఖ సర్వసభ్య సమావేశం దానవాయిపేటలో ఆదివారం నిర్వహించారు. సంఘ 39వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అసోసియేషన్ సభ్యులంతా జెండా ఎగురవేశారు. గంగా ఎమర్జెన్సీ ఆసుపత్రి వైద్యులు పరమహంస, చైతన్య, స్పందన, వెంకటేష్ పాల్గొని పలు అంశాలపై మాట్లాడారు. లంక సత్యనారాయణ, కొమ్మూ శ్రీనివాస్, ఎస్.కె. ఇమాన్, ఎస్.కె.సిద్దు పాల్గొన్నారు.

సినిమాలు

దానవాయిపేట: శ్యామల, అనుశ్రీ, రాజా, వీఎస్ మహల్, అశోక, కుమారి, సూర్యప్యాలెస్, స్వామి, అప్సర, రంభ: **దేవర,** సూర్య మినీ, ఊర్వశి: సత్యం సుందరం, మేనక: **మత్తు వదలరా-2,** శివజ్యోతి: కళింగ.

నేడు వినతుల స్వీకరణ

టి.నగర్: ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక జరుగుతుంది. కమిషనర్ కేతన్ గర్గ్ పాల్గొని సమస్యలపై వినతులు స్వీకరించడం జరుగుతుంది.

రోజులు గడుస్తున్నా నాన్చుడే..

మోరంపూడి కూడలిలో సర్వీసురోడ్ల అభివృద్ధి ఎప్పటికో?

జాతీయ రహదారిలోని మోరంపూడి కూడలి వద్ద కొత్త పైవంతెన(ఫ్లైఓవర్)పై ట్రాఫిక్‌ను అనుమతించి అప్పుడే 22 రోజులు గడుస్తున్నా కింద ఇరువైపులా సర్వీసురోడ్ల అభివృద్ధి పనులు మాత్రం మొదలుకావడం లేదు. గుంతలతో అధ్వానంగా ఉన్న సర్వీసు రోడ్లపై రాకపోకలకు వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం వస్తే మరింత అవస్థలు పడుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదు. పనులు ఎప్పటినుంచి చేపడతారనేది కూడా అర్థంకావడంలేదు. – **న్యూస్‌టుడే, వి.ఎల్.పురం**

ఇటీవల కురిసిన వర్షానికి వంతెనపై నిలిచిన నీరు

మోరంపూడి పైవంతెన పనుల విషయంలో ఆదినుంచి తీవ్రజాప్యం జరుగుతూనే వచ్చింది. గత వైకాపా ప్రభుత్వంలో గడువులు మీద గడువులు పెంచుకుంటూ వచ్చారు. మార్చిన అంచనాలతో మంజూరైన ఈ పైవంతెనకు 2022 సెప్టెంబరు 22న వర్చువల్ విధానంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ శంకుస్థాపన చేసినప్పటికీ గతేడాది ఫిబ్రవరిలో పనులు ప్రారంభించారు. అయినప్పటికీ నత్తనడకనే సాగుతూ వచ్చాయి. ప్రభుత్వం మారి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వేగవంతం చేసినప్పటికీ ఇంకా కొన్ని పనులు మిగిలే ఉన్నాయి. సుమారు రూ.60 కోట్లతో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ(ఎన్‌హెచ్‌ఏఐ) అధికారుల పర్యవేక్షణతో చేపట్టిన పనుల తీరుపై కూటమి ప్రజాప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేశారు. త్వరగా పూర్తిచేసి గత ఆగస్టు 15 నాటికే అప్పగించాలని ఆదేశించినప్పటికీ సంబంధిత గుత్తేదారు సంస్థ పూర్తి చేయలేకపోయింది.

అసంపూర్తి పనులతోనే ప్రారంభోత్సవం

నిత్యం రద్దీగా ఉండే మోరంపూడి కూడలి వద్ద ఇరువైపులా ఉన్న సర్వీసులు రోడ్లు ఇటీవల వర్షాలకు మరింత ధ్వంసమై ప్రమాదకరంగా మారడంలో తక్షణం ట్రాఫిక్‌కు మళ్లించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్ణయించారు. ప్రస్తుతం ఇక్కడి పరిస్థితుల దృష్ట్యా అసంపూర్తి పనులతోనే ఎట్టకేలకు ఈ నెల 8న పైవంతెనకు లాంఛనంగా ప్రారంభోత్సవం చేసి దానిమీద నుంచి ట్రాఫిక్ మళ్లింపునకు చర్యలు తీసుకున్నారు. వంతెనపై పూర్తిస్థాయిలో విద్యుత్తు సంబాల ఏర్పాటు, డివైడర్ అభివృద్ధి పూర్తికానప్పటికీ జాతీయ రహదారి మీదుగా వెళ్లే వాహనాల రాకపోకలకు అనుమతించారు. దీంతో కింద ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో సర్వీసురోడ్ల పనులు ప్రారంభిస్తారని వాహనచోదకులు ఆశించారు. అప్పుడే 22 రోజులు గడిచినా పనులు ప్రారంభించకపోవడంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు.

భారీవర్షం వస్తే..

గట్టిగా వర్షం వస్తే సర్వీసు రోడ్లపై నీరు నిలిచిపోడం.. అసలే గుంతలమయంగా ఈ రోడ్లు ఉండటంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వంతెనపై కూడా కొన్నిచోట్ల వర్షం నీరు నిలిచిపోతుంది. లెవలింగ్ లేయర్ రోడ్డు వేయకపోవడమే దీనికి కారణంగా చెబుతున్నారు. ఇకనైనా అధికారులు చర్యలు చేపట్టి మిగతా పనులు కూడా పూర్తిచేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వాహనచోదకులు కోరుతున్నారు. దీనిపై సంబంధిత ఎన్‌హెచ్‌ఏఐ అధికారులను వివరణ కోరేందుకు ఫోన్‌లో ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

చినుకులు పడితే పైవంతెన వద్ద సర్వీసు రోడ్ల పరిస్థితి ఇలా..

ప్రజా సమస్యలపై పోరాడాలి: సీపీఐ

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ప్రజాసమస్యలపై పోరాడేందుకు సిద్ధంగా ఉండాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ పిలుపునిచ్చారు. ఆదివారం తాడితోట వద్ద జరిగిన ట్రాన్స్‌పోర్టు కార్మికుల సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పేద, ధనిక తారతమ్యాలు ఉన్నంతవరకు మార్క్సిజం ఉంటుందన్నారు. దేశంలో 54 శాతం సంపద కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమైందన్నారు. ప్రజలు సృష్టించిన సంపదంతా బడా కార్పొరేట్ సంస్థల్లోకే పోతుందన్నారు. పాలకులు బడా పారిశ్రామికవేత్తలకు దాసోహమయ్యారని విమర్శించారు. జిల్లాను టూరిజం హబ్‌గా తీర్చిదిద్దడం వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. కుటీర పరిశ్రమలకు ప్రోత్సాహం అందించాల్సి ఉందన్నారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో సీపీఐ పోటీ చేసేందుకు సిద్ధంగా ఉందని, ఆ మేరకు పార్టీ అనుసంబంధ శాఖల నిర్మాణాన్ని వేగవంతం చేయాని శ్రేణులకు సూచించారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మధు, జట్ల లేబర్ యూనియన్ అధ్యక్షుడు రాంబాబు, సీపీఐ నగర కార్యదర్శి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

వీనులవిందుగా సంగీత కచేరి

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: సంగీతలహరి సాంస్కృతిక సేవా సమితి నెలవారీ సంగీత సభ ఆదివారం సాయంత్రం జరిగింది. దానవాయిపేట పాండురంగస్వామిఐ ఆలయ ప్రాంగణంలోని వేదికపై నిర్వహించిన సభలో మల్లాది నరసింహారావు కర్ణాటక గాత్ర సంగీత కచేరీ వీనుల విందుగా సాగింది. వంగల నరసింహాచార్యులు మృదంగం, పురాణం గణపతి వయోలిన్‌పై సహకారం అందించారు. సంస్థ నిర్వాహకుడు ఎం. ఈశ్వర కుమార్‌దేవ్ కళాకారులను సత్కరించారు. పలువురు సంగీతాభిమానులు హాజరయ్యారు.

నడకతో గుండె పదిలం

ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఆదివారం తిలక్‌రోడ్డులోని పల్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో 'గుండె కోసం నడక' పేరిట అవగాహన కార్యక్రమం, ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. తొలుత ఆసుపత్రి నుంచి ఐఎంఏ వరకు నిర్వహించిన వ్రీకే రన్‌ను భారతి చెస్ట్ ఇన్‌స్టిట్యూట్ అధినేత, వైద్యనిపుణుడు గూడూరి శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈసీజీ, 2డీ ఎకో, బీపీ, షుగర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. వైద్యనిపుణులు లక్ష్మణ్, వంశీకృష్ణంరాజు సేవలందించారు.

■ రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో రోటరీక్లబ్ రాజమండ్రి రివర్‌సిటీ ఆధ్వర్యంలో ఆరోగ్యమైన గుండె.. ఆరోగ్యమైన మనస్సు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. హృద్రోగ నిపుణుడు ఎ. శివప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్ రామచంద్రరావు, నాళం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

– **న్యూస్‌టుడే, వి.ఎల్.పురం, దేవీచౌక్**

విద్యార్థుల్లా మారి.. మైదానంలో ఆటలాడి..

రోజంతా తరగతి గదిలో పాఠాలు బోధించే ఉపాధ్యాయులు వారు.. విద్యార్థుల్లా మారిపోయారు. మైదానంలో ఆటలాడారు. పరుగులు పెట్టారు.. బంతులు విసిరారు.. బ్యాడ్మింటన్ ఆడారు.. ఒకరిపై ఒకరు పోటీపడ్డారు. యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్(యూటీఎఫ్) 50 వసంతాల వేడుక సందర్భంగా రాజమహేంద్రవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టీచర్స్ ఒలింపిక్ ఆదివారం నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా పలువురు ఉపాధ్యాయులు హాజరై ఉత్సాహంగా వివిధ క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'న్యూస్‌టుడే'తో తమ ఆనందాన్ని పంచుకున్నారు. – **న్యూస్‌టుడే, శ్యామలా సెంటర్**

పరుగు పోటీలో ఉపాధ్యాయులు

పాట్‌పుట్ విసురుతూ..

చెప్పలేనంత ఆనందం

నా పేరు **పి.ధనలక్ష్మి.** కొవ్వూరు మండలం బంగారప్పేట ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా పని చేస్తున్నాను. బాల్ బ్యాడ్మింటన్ జాతీయ స్థాయిలో ఆడాను. ఆ తర్వాత ఉద్యోగం రావడంతో క్రీడలకు దూరమయ్యాను. మళ్లీ ఆడే అవకాశం ఎక్కడా రాలేదు. చాన్నాళ్ల తర్వాత ఇప్పుడు మైదానంలో అడుగు పెడుతుంటే చెప్పలేనంత ఆనందంగా ఉంది. ఇకపై ఆరోగ్యం కోసమైనా నా ఆటను కొనసాగిస్తాను.

త్రోబాల్‌లో రాష్ట్ర స్థాయికి..

నా పేరు **జహీరా బేగం.** ధవళేశ్వరం ప్రభుత్వ పాఠశాలలో ఉర్దూ బోధిస్తున్నాను. 8వ తరగతి చదువుతున్నప్పుడు పాఠశాల క్రీడల్లో త్రోబాల్, వాలీబాల్, బ్యాడ్మింటన్ ఆడేదాన్ని. త్రోబాల్‌లో రాష్ట్రస్థాయి వరకు ఆడాను. మళ్లీ ఇప్పుడు మైదానంలో పరుగు కోసం అడుగు పెట్టాను. త్రోబాల్ ఆడతాను. చాలా సంవత్సరాల తర్వాత ఆడుతున్నందుకు ఎంతో ఆనందంగా ఉంది.

మళ్లీ 30 ఏళ్లకు..

నా పేరు **శ్యామలాదేవి.** బొమ్మూరు జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నాను. ప్రస్తుతం నా వయసు 54 సంవత్సరాలు. కందుకూరి రాజ్యలక్ష్మి మహిళా డిగ్రీ కళాశాలలో చదువుతున్నప్పుడు ఆంధ్రా యూనివర్సిటీ తరపున రాష్ట్రజట్టులో కబడ్డీ ఆడాను. వాలీబాల్ రాష్ట్రస్థాయిలో ఆడాను. ఆటలపై ఇష్టంతోనే పీడీ అయ్యాను. మళ్లీ 30 ఏళ్ల తర్వాత షాట్‌పుట్ వేశాను. ఈ ఆనందం మాటల్లో చెప్పలేను.

అదే ఉత్సాహం..

నా పేరు **సాకానిక.** కడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా పనిచేస్తున్నాను. యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సభ్యురాలిగా ఉన్నాను. పాఠశాలలో చదువుతున్నప్పుడు కబడ్డీ, రన్నింగ్ ఆడేదాన్ని. రోజంతా నాలుగు గోడల మధ్య పాఠాలు బోధించే మేము ఇలా మైదానంలో ఆడుగు పెడుతుంటే పాత జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయి. అప్పటిలా ఆడలేకపోయినప్పటికీ అదే ఉత్సాహంతో ఆడుకుంటున్నాం.

సిబ్బంది లేక.. ఆదాయం రాక..

రాజమహేంద్రవరం వ్యవసాయ మార్కెట్ కమిటీకి సిబ్బంది కొరతతో పాటు ఆదాయం కూడా గణనీయంగా తగ్గిపోయింది. నిత్యం కళకళలాడుతూ ఉండే కమిటీ విభజన తర్వాత సిబ్బందిని ఇతర ప్రాంతాలకు సర్దుబాటు చేయడం, ఉద్యోగ విరమణ చేసిన వారి స్థానంలో కొత్తవారిని నియమించకపోడంతో ప్రస్తుతం ఒక్కరు మాత్రమే శాశ్వత సిబ్బంది ఉన్నారు. దీంతో అందుబాటులో ఉన్న ఔట్‌సోర్సింగ్ (పొరుగుసేవల) సిబ్బందితోనే నెట్టుకు రావాల్సి వస్తోంది.

– **న్యూస్‌టుడే, దేవీచౌక్**

ఏఎంసీ దుస్థితి ఇదీ..

వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం

రాజమహేంద్రవరం మార్కెట్ కమిటీని 2020లో కొత్తగా రాజానగరం, రంపచోడవరం మార్కెట్ కమిటీలను ఏర్పాటు చేశారు. దీంతో గతంలో ఉన్న 13 మండలాలు కాస్తా రాజమహేంద్రవరం అర్బన్, గ్రామీణం, కడియం మండలాలు మాత్రమే మిగిలాయి. ఆదాయానికి భారీగా గండిపడింది. సిబ్బందిని సైతం మూడు కమిటీలకు సర్దుబాటు చేశారు. ఇక్కడ మంజూరైన రెగ్యులర్ పోస్టులు 12 కాగా నలుగురు మాత్రమే మిగిలారు. వారిలో ముగ్గురు డెప్యూటేషన్‌పై వెళ్లిపోగా ప్రస్తుతం సూపర్‌వైజర్ ఒక్కరే ఉన్నారు. కార్యదర్శి కూడా కరపలో బాధ్యతలు నిర్వరిస్తూ ఇక్కడ బాధ్యుడు(ఎఫ్ఏసీ)గా ఉన్నారు. దీనివల్ల వారంలో మూడు నాలుగు రోజులు మాత్రమే అందుబాటులో ఉంటారు. భారమంతా సూపర్‌వైజర్‌పైనే. సూపర్‌వైజర్‌తో పాటు ఏడుగురు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ఉన్నారు. ప్రస్తుతం వీరితోనే నిర్వహణ బాధ్యతలు నెట్టుకు వస్తున్నారు. సూపర్‌వైజర్ కూడా డిసెంబరులో ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఆమె కూడా వెళ్లిపోతే పొరుగుసేవల ఉద్యోగులు మాత్రమే మిగులుతారు.

అరకొర లక్ష్యాలే..

రాజమహేంద్రవరం మార్కెట్ కమిటీకి గతంలో ఏడాదికి సుమారు రూ.4 కోట్ల నుంచి రూ.5 కోట్ల వరకు ఆదాయం వచ్చేది. విడిపోయిన తర్వాత కీలకమైన కోరుకొండ, రాజానగరం, చెట్టి వంటి చెక్‌పోస్టులు వేరే కమిటీల్లోకి వెళ్లాయి. ప్రస్తుతం కొత్తగా ఏర్పాటు చేసిన కాతేరు సమీపంలో బ్రిడ్జిపై ఒకే ఒక చెక్‌పోస్టు ఉంది. దీని ద్వారా రూ.8.27 లక్షల ఆదాయం మాత్రమే లభిస్తోంది. అద్దెల రూపంలో మరో రూ.2.62 లక్షలు లభిస్తోంది. ప్రస్తుత మార్కెట్ కమిటీకి గత ఏడాది రూ.3.90 కోట్ల లక్ష్యం నిర్దేశించగా రూ.81.48 లక్షలు మాత్రమే వచ్చింది. ఈ ఏడాది రూ.4.21 కోట్ల ఇవ్వగా ఇప్పటివరకు రూ.69.95 లక్షలు వచ్చాయి.

చాలీచాలని వేతనం..

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు గత మూడు దశాబ్దాలుగా చాలీచాలని వేతనంతో తమ కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. వీరిలో 30 ఏళ్ల నుంచి పనిచేస్తున్నవారు కూడా ఉన్నారు. ప్రస్తుతం ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్(డీఈఓ), నలుగురు యార్డు అసిస్టెంట్లు, ఇద్దరు వాచ్‌మెన్‌లు ఉన్నారు. డీఈఓకు రూ.18 వేలు, మిగతా వారికి రూ.15 మాత్రమే వస్తున్నాయి. కొత్త ప్రభుత్వంలోనైనా తమ తలరాతలు మారతాయని వారు ఆశిస్తున్నారు.

పోస్టుల భర్తీకి ప్రతిపాదనలు

పోస్టుల భర్తీకి ప్రతిపాదనలు ఉన్నట్లు ఉన్నతశ్రేణి మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. సిబ్బంది కొరత విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామన్నారు. యూడీసీ, ఎల్‌డీసీ, సూపర్‌వైజర్, గ్రేడ్-2 కార్యదర్శి, అసిస్టెంట్ కార్యదర్శితో పాటు ఇతర పోస్టులను కూడా భర్తీ చేయాల్సి ఉందన్నారు.

ఎన్ఎస్ఎస్ వాలంటీరు ప్రతిభ

రాజానగరం, న్యూస్‌టుడే: గైట్ ఫార్మసీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీరు ఎం.కీర్తిక జిల్లా పర్యాటకాభివృద్ధి సంస్థ నిర్వహించిన వ్యాస రచన పోటీలో ద్వితీయ బహుమతిని కైవసం చేసుకుందని ప్రిన్సిపల్ ఎండీ ధనరాజు ఆదివారం తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లా పర్యాటకాభివృద్ధి సంస్థ నన్నయ విశ్వవిద్యాలయంలో ఈ పోటీలు నిర్వహించిందన్నారు. పర్యాటకం-శాంతి అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో ద్వితీయ స్థానంలో నిలిచి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి చేతుల మీదుగా బహుమతి అందుకుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిని ఎన్ఎస్ఎస్ పీఓ షేక్ మీరా, అధ్యాపకులు అభినందించారు.

దసరాకి ముస్తాబు

బొమ్మూరు: దసరా ఉత్సవాలు అక్టోబర్ 3 నుంచి ప్రారంభకానున్నాయి. ఈ నేపథ్యంలో శాటిలైట్‌సిటీ, బొమ్మూరు, మోరంపూడిలో అమ్మవారి చిగ్రహాలు పూజలందుకోవడానికి ముస్తాబవుతున్నాయి. వివిధ రంగుల్లో సైజుల వారీగా వీటి ధర రూ.3 నుంచి 10 వేలకు పైగా ఉంటాయని నిర్వాహకులు చెబుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీ ప్రాంతంలో ప్రజా సమస్యలు ఇబ్బంది పెడుతున్నాయా? ప్రభుత్వం నుంచి సక్రమంగా అందాల్సిన లబ్ధి మీకు చేరలేదా? ఇలా ఏ సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. చిత్రాలను, వివరాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

సమస్యలపై సంప్రదించాల్సిన నంబర్లు
83282 39927
80089 02897

చెత్త తొలగించరూ..

22వ డివిజన్ మెయిన్‌రోడ్డు ఆనుకుని ఉన్న పప్పుల వారి వీధిలో పేరుకుపోయిన చెత్తను నాలుగు రోజులుగా తరలించకపోవడంతో దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. పలుమార్లు పారిశుద్ధ్య సిబ్బందికి సూచించినా ఫలితం లేదని, ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. – **న్యూస్‌టుడే, దానవాయిపేట**

దుర్భరం.. దుర్గంధం..

నగరంలోని 20వ డివిజన్ కోటిపల్లి బస్టాండు నుంచి రోడ్డురైలు వంతెనపైకి వెళ్లే ప్రధాన మార్గంలో ద్విచక్ర వాహనాల షోరూం ఎదురుగా డ్రైయినేజీ దుర్గంధంతో నిండి ఉంది. స్థానిక హోటళ్ల నుంచి వస్తున్న వ్యర్థాలు పేరుకుపోయి అనేక సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఆ మార్గంలో కాలువలో చెత్త తొలగించాలని వారు కోరుతున్నారు. – **న్యూస్‌టుడే, దానవాయిపేట**

కారు ఢీకొని గాయాలు

రాజమహేంద్రవరం నేరవార్తలు: వీరభద్రనగర్‌కి చెందిన పి.స్వరూప్‌రాజ్ శనివారం రాత్రి దానవాయిపేట గాంధీపార్కు రోడ్డులో ద్విచక్రవాహనంపై వెళ్తున్న తరుణంలో ఓ కారు ఢీకొంది. ఆ ప్రమాదంలో అతడి కాలికి తీవ్రగాయం కావడంతో నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆసుపత్రి వర్గాల సమాచారంతో ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

పాదచారుడికి..

శ్రీరామ్‌నగర్ ప్రాంతానికి చెందిన టి.రాజు మల్లయ్యపేట పెట్రోల్‌బంకు వద్ద శనివారం రాత్రి రోడ్డు దాటుతున్న తరుణంలో ఓ ద్విచక్రవాహనం ఢీకొంది. ఆ ఘటనలో అతడికి తీవ్రగాయాలు కావడంతో ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆ మేరకు ఆసుపత్రి వర్గాలు మూడో పట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చారు.

సారా విక్రేత అరెస్టు

వెంకటనగరం ప్రాంతానికి చెందిన టి.రాజు కాతేరు గామన్ వంతెన వద్ద సారా విక్రయిస్తుండగా మూడో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. అతడి వద్ద ఉన్న 10 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

సేవలు మరువలేనివి

టి.నగర్, న్యూస్‌టుడే: ఆల్ ఇండియా క్రూసిబుల్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి సేవలు మరువలేనివని ఆ సంఘ ప్రతినిధులు తెలిపారు. ఇటీవల ఆయన మృతిచెందిన నేపథ్యంలో సంస్మరణ సభను ఆదివారం నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మజ్జి అనంతరెడ్డి, దండు సాంబమూర్తి, కొల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

మా క్లయింట్ తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, దానవాయిపేట కాపురస్తులు సత్తి సూర్రెడ్డి గారి కుమారుడు వెంకటరెడ్డి గారు ది. 14-09-2024 తేదీన తన ఆస్తికి సంబంధించిన స్థిరాస్తి ఒరిజినల్ దస్తావేజులు జెరాక్స్ తీయించుకుని J.N.రోడ్ సమీపంలో ప్రియాంక జెరాక్స్ షాపు వద్ద నుండి దానవాయిపేట వెళ్లే మార్గమధ్యలో పడిపోయినవి. దస్తావేజులు వివరం:

1. 09-04-2009 ఒరిజినల్ క్రియ దస్తావేజు No. 1642/2009, SRO, రాజమండ్రి
2. ఈ దస్తావేజు ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం. 2624/85, SRO, రాజమండ్రి, Dt. 11-04-1985
3. 30-12-2017 ఒరిజినల్ శెటిల్‌మెంట్ దస్తావేజు No.4714/2017, SRO, కడియం
4. ఈ దస్తావేజు ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం. 1225/76, SRO, రాజమండ్రి, Dt. 30-04-1976.
5. 30-12-2017 ఒరిజినల్ శెటిల్‌మెంట్ దస్తావేజు No.4713/2017, SRO, కడియం
6. ఈ దస్తావేజు ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం. 1604/92, SRO, రాజమండ్రి, Dt. 26-02-1992.
7. ఈ దస్తావేజు ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం. 10640/92, SRO, రాజమండ్రి, Dt. 16-12-1992.

సదరు డాక్యుమెంట్స్ ఎవరికైనా దొరికిన ఎడల క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

రాజమహేంద్రవరం, Dt.29-09-2024. **S.వీరరాఘవరెడ్డి,** అడ్వకేట్ రాజమహేంద్రవరం, Cell: 93463 22113

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

దసరాకి ముస్తాబవుతున్న అమ్మవార్లు

శాటిలైట్‌సిటీలో రోడ్డు పక్కన దేవీ విగ్రహాలు

బొమ్మూరు: దసరా ఉత్సవాలు అక్టోబర్ 3 నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ నేపథ్యంలో శాటిలైట్‌సిటీ, బొమ్మూరు, మోరంపూడిలో అమ్మవారి విగ్రహాలు పూజలందుకోవడానికి ముస్తాబవుతున్నాయి. వివిధ రంగుల్లో సైజుల వారీగా వీటి ధర రూ.3 వేల నుంచి 10 వేలకు వైగా ఉంటాయని నిర్వాహకులు చెబుతున్నారు.

సినిమాలు

దానవాయిపేట: శ్యామల, అనుశ్రీ, రాజా, వీఎస్ మహల్, అశోక, కుమారి, సూర్యప్యాలెస్, స్వామి, అప్సర, రంభ: **దేవర,** సూర్యమినీ, ఊర్వశి: **సత్యం సుందరం,** మేనక: **మత్తు వదలరా-2,** శివజ్యోతి: **కళింగ.**

3 నుంచి దేవీచౌక్ దుర్గమ్మ ఉత్సవాలు

గండేపల్లి(జగ్గంపేట), న్యూస్‌టుడే: గోకవరం దేవీ చౌక్ కనకదుర్గమ్మ అమ్మవారి ఉత్సవాల కరపత్రాన్ని ఆదివారం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అక్టోబర్ 3 నుంచి 12 వరకు అమ్మవారి శరన్నవరాత్రులు అంగరంగ వైభవంగా నిర్వహించాలని కమిటీ సభ్యులకు సూచించారు. తెదేపా, భాజపా నాయకులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

చెత్త కుప్పలతో అవస్థలు

సమస్య: స్థానిక హుకుంపేట పంచాయతీ పరిధిలో ప్రధాన కాలువల నుంచి తీసిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త కుప్పలు సక్రమంగా తొలగించకుండా వదిలేస్తున్నారు. దీని వలన దోమల వ్యాప్తి పెరిగిపోతుంది.

- పి.బాలాజీ, స్థానికుడు

సమాధానం: సిబ్బందిని పంపిస్తాం. చెత్త కుప్పలు తొలగించే విధంగా చర్యలు తీసుకుంటాం.

- పంచాయతీ కార్యదర్శి, వెంకట్రావు

మురుగుతో ఇబ్బంది

సమస్య: పిడింగొయ్యి పంచాయతీ పరిధి గణేష్‌నగర్ కాలనీలో మురుగు కాలువల్లో నీరు సక్రమంగా వెళ్లక ఇబ్బందులు పడుతున్నాం. దీన్ని శుభ్రపరచి మురుగు పోయే మార్గం ఏర్పాటు చేయాలి.

- పి.వనజ, స్థానికురాలు

సమాధానం: సిబ్బందిని పంపించి, కాలువలు శుభ్రపరిచే విధంగా చర్యలు తీసుకుంటాం.

- రూప్‌చంద్, పిడింగొయ్యి పంచాయతీ కార్యదర్శి

– న్యూస్‌టుడే, హుకుంపేట

గడ్డి తొలగించాలి

సమస్య: రంగాపురం వైతు సేవా కేంద్రం ఆవరణ పిచ్చిమొక్కలతో నిండి ఉంది. ఇందులో అడుగు పెట్టడానికి భయంగా ఉంది. ఈ చెత్తను వెంటనే తొలగించాలి.

- సుబ్బారావు, స్థానికుడు

సమాధానం: చెత్త తొలగించటానికి ఇప్పటికే గడ్డిమందు చల్లాం. చల్లిన వెంటనే వర్షాలు వచ్చిన కారణంగా అది పని చేయలేదు. ప్రస్తుతం వర్షాలు తగ్గడంలో తుప్పలు తొలగించటానికి గడ్డిమందు మరోసారి చల్లుతాం.

- అశోక్ కుమార్, పంచాయతీ కార్యాదర్శి రంగాపురం

– న్యూస్‌టుడే, బిక్కవోలు

నీటి వృథా అరికట్టాలి

సమస్య: బొమ్మూరు పాతపేట చర్చి వద్ద వీధి కొళాయి నుంచి నీరు వృథాగా పోతుంది. నీరు కాలువలోకి చేరడం వల అది నిండి పోతుంది. **- శ్రీకాంత్, స్థానికుడు**

సమాధానం: మరమ్మతులు చేయించి నీరు వృథా కాకుండా చూస్తాం. **- శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి, బొమ్మూరు**

– న్యూస్‌టుడే, బొమ్మూరు

గుంత పూడ్చాలి

సమస్య: జి.యర్రంపాలెం నుంచి కె.తుంగపాడు వెళ్లే ర.భ.శాఖ రహదారి మధ్యలో రెండేళ్ల క్రితం చిన్నగా పడిన రంధ్రం ఏడాది కాలంగా పెద్దదై ప్రమాదకరంగా మారింది. రాత్రి సమయాలలో ద్విచక్రవాహనదారులు ఈ గోతిలో పడి క్షతగాత్రులవుతున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలి. **- బూదేటి శివనాగరాజు, జి.యర్రంపాలెం**

సమాధానం: ఈ రంధ్రం పూడ్చి మరమ్మతులు చేసేందుకు చర్యలు తీసుకున్నాం. కల్వర్టు స్లాబుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరు కాగానే దానినీ బాగు చేసి రవాణాకు అనుకూలంగా చేస్తాం. **- వి.కిరణ్‌కుమార్, ఏఈ, ఆర్‌అండ్‌బీ**

– న్యూస్‌టుడే, రాజానగరం

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: ధవళేశ్వరం: 91212 29057, కడియం: 91212 29062, అనపర్తి: 91000 20947

పిల్లల్లా మారి.. మైదానంలో ఆటలాడి..

• ఉత్సాహంగా యూటీఎఫ్ టీచర్స్ ఒలింపిక్

పరుగు పెడుతున్న ఉపాధ్యాయనులు

షాట్‌పుట్ విసురుతూ..

శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే: రోజంతా తరగతి గదిలో పాఠాలు బోధించే ఉపాధ్యాయులు వారు.. విద్యార్థుల్లా మారిపోయారు. మైదానంలో ఆటలాడారు. పరుగులు పెట్టారు.. బంతులు విసిరారు.. బ్యాడ్మింటన్ ఆడారు.. ఒకరిపై ఒకరు పోటీపడ్డారు. యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్(యూటీఎఫ్) 50 వసంతాల వేడుక సందర్భంగా రాజమహేంద్రవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టీచర్స్ ఒలింపిక్ ఆదివారం నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా పలువురు ఉపాధ్యాయులు హాజరై ఉత్సాహంగా వివిధ క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'న్యూస్‌టుడే'తో తమ ఆనందాన్ని పంచుకున్నారు.

చెప్పలేనంత ఆనందం..

నా పేరు **పి.ధన లక్ష్మి.** కొవ్వూరు మండలం బంగారువు పేట ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా పనిచేస్తున్నాను. బాల్ బ్యాడ్మింటన్ జాతీయ స్థాయిలో ఆడాను. ఆ తర్వాత ఉద్యోగం రావడంతో క్రీడలకు దూరమయ్యాను. మళ్లీ ఆడే అవకాశం ఎక్కడా రాలేదు. చాన్నాళ్ల తర్వాత ఇప్పుడు మైదానంలో అడుగు పెడుతుంటే చెప్పలేనంత ఆనందంగా ఉంది. ఇకపై ఆరోగ్యం కోసమైనా నా ఆటను కొనసాగిస్తాను.

త్రోబాల్‌లో రాష్ట్రస్థాయికి..

నా పేరు **జహీరా బేగం.** ధవళేశ్వరం ప్రభుత్వ పాఠశాలలో ఉర్దూ బోధిస్తున్నాను. 8వ తరగతి చదువుతున్నప్పుడు పాఠశాల క్రీడల్లో త్రోబాల్, వాలీబాల్, బ్యాడ్మింటన్ ఆడేదాన్ని. త్రోబాల్‌లో రాష్ట్ర స్థాయి వరకు ఆడాను. మళ్లీ ఇప్పుడు మైదానంలో పరుగు కోసం అడుగు పెట్టాను. త్రోబాల్ ఆడతాను. చాలా సంవత్సరాల తర్వాత ఆడుతున్నందుకు ఎంతో ఆనందంగా ఉంది.

మళ్లీ 30 ఏళ్లకు..

నా పేరు **శ్యామలాదేవి.** బొమ్మూరు జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నాను. ప్రస్తుతం నా వయసు 54 సంవత్సరాలు. కందుకూరి రాజ్యలక్ష్మి మహిళా డిగ్రీ కళాశాలలో చదువుతున్నప్పుడు ఆంధ్రా యూనివర్సిటీ తరపున రాష్ట్రజట్టులో కబడ్డీ ఆడాను. వాలీబాల్ రాష్ట్రస్థాయిలో ఆడాను. ఆటలపై ఇష్టంతోనే పీడీ అయ్యాను. మళ్లీ 30 ఏళ్ల తర్వాత షాట్‌పుట్ వేశాను. ఈ ఆనందం మాటల్లో చెప్పలేను.

అదే ఉత్సాహం..



నా పేరు **సాకానిక.** కడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎస్జీజీగా పనిచేస్తున్నాను. యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సభ్యురాలిగా ఉన్నాను. పాఠశాలలో చదువుతున్నప్పుడు కబడ్డీ, రన్నింగ్ ఆడేదాన్ని. రోజంతా నాలుగు గోడల మధ్య పాఠాలు బోధించే మేము ఇలా మైదానంలో అడుగు పెడుతుంటే పాత జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయి. అప్పటిలా ఆడలేకపోయినప్పటికీ అదే ఉత్సాహంతో ఆడుకుంటున్నాం.

కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల, కమిటీ సభ్యులు

ఉత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

రాజానగరం: చక్రద్వారబంధంలో దేవీ చౌక్ వద్ద నిర్వహిస్తున్న 82వ దేవీ నవరాత్రి మహోత్సవాల గోడ పత్రికను ఆదివారం ఎమ్మెల్యే బత్తుల ఆవిష్కరించారు. ఇవి అక్టోబరు మూడో తేదీన ప్రారంభమై 15వ తేదీ వరకు కొనసాగుతాయని కమిటీ వారు వివరించారు.

కోరుకొండ: కోరుకొండ- కాపవరం జంక్షన్ వద్ద ఉన్న రాజరాజేశ్వరిదేవి ఆలయంలో ప్రారంభం కానున్న దేవీ నవరాత్రి ఉత్సవాల పోస్టరును ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం ఆవిష్కరించారు. ధర్మకర్త నీరుకొండ బాబ్జి ఆధ్వర్యంలో నిర్వాహకులు పాల్గొని ఉత్సవాల కార్యక్రమాలను వివరించారు. జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేకు అందజేశారు. కర్రి గణేష్, వెంకటరమణ, బదిరెడ్డి దొర, మల్లేశ్వరరావు, కోటి, రాంబాబు, హరి, వీర్రాజు, నాగు, శివ, కట్టా సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వినాయకుని రథోత్సవం

కోరుకొండ: శ్రీరంగపట్నం గౌరీ సెంటరులో నెలకొల్పిన వినాయక విగ్రహాలను నూతనంగా తయారు చేసిన రథంపై ఆదివారం ఊరేగించారు. ఎమ్మెల్యే బలరామకృష్ణ, వెంకటలక్ష్మి దంపతులు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, కంబాల శ్రీనివాసరావు తదితరులు వేర్వేరుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళం

ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డికి చెక్కు అందిస్తున్న పాఠశాల యాజమాన్యం

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధి కోసం కుతుకులూరు గ్రామానికి చెందిన ప్రశాంత్ విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు రూ.50 వేలు విరాళాలు సేకరించారు. ఆదివారం రామవరంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని పాఠశాల ఛైర్మన్ నల్లమిల్లి తాతారెడ్డి, ప్రిన్సిపల్ సాయి భరద్వాజ్, కరస్పాండెంట్ సత్తిబాబు కలిసి వీటికి సంబంధించిన డీడీని అందజేశారు. విరాళం అందజేసిన విద్యార్థులను, పాఠశాల యాజమాన్యాన్ని ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన తేతల శ్యామ్ సందీప్‌రెడ్డిని ఎమ్మెల్యే అభినందించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ వెంకన్నబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఒరిగిన స్తంభం.. పొంచి ఉన్న ప్రమాదం

ప్రమాదం పొంచి ఉన్నట్లు కళ్లెదుటే కనిపిస్తున్నా పట్టించుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. రాజమహేంద్రవరం-కాకినాడ మధ్య ఉన్న ఏడీబీ రోడ్డులో రంగంపేట వద్ద ఉన్న నల్లచెరువు గట్టుపై 11కేవీ విద్యుత్తు స్తంభం చెరువులోకి దాదాపు పూర్తిగా ఒరిగిపోయి ఉంది. నిరంతరం నాణ్యమైన విద్యుత్తు సరఫరా కోసం ఓ పరిశ్రమ యాజమాన్యం ఖర్చుతో దీనిని ఏర్పాటు చేసుకోగా దీని నిర్వహణ మాత్రం విద్యుత్తు శాఖదే. ఈ స్తంభం పడిపోకుండా ఉండే ఆధార తీగ మూడు నెలల క్రితం తెగిపోయింది. ఇది పడిపోయే స్థితిలో ఉండటంతో ఆ సమయంలో చెరువులో ఎవరున్నా ప్రమాదభారిన పడే అవకాశం ఉంది. ఈ చెరువులో రైతులు పశువులు కడగడం చేస్తుంటారు. దీనిపై రంగంపేట ఇన్‌చార్జి ఏఈ శ్రీనివాస్‌ను ప్రశ్నించగా ఇటీవలే ఏఈ నాగేశ్వరరావు బదిలీపై వెళ్లారని, రెండు రోజుల్లోనే కొత్త ఏఈ బాధ్యతలు స్వీకరిస్తారని, ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని వివరించారు. **- న్యూస్‌టుడే, రంగంపేట**

చిన్నబోయిన అంబేడ్కర్ ఉద్యానం

మురమండలో కళావిహీనంగా ఉద్యానం

కడియం, న్యూస్‌టుడే: కడియం మండలంలో ఉద్యానాలు కలిగిన గ్రామాలు చాలా అరుదు. మైదానాలు కనిపిస్తే చాలు గత పాలకులు ఏదో ఒక భవనమంటూ శంకుస్థాపనలు చేసి కొబ్బరికాయలు కొట్టి మమ అనిపించేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని వృద్ధులు, మహిళలు, చిన్నారులు ఉదయాన్నే నడకతో పాటు క్రీడలు ఆడుకునేందుకు మొగ్గుచూపుతున్నారు. మురమండలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఉద్యానం మౌలిక వసతుల లేమితో కొట్టుమిట్టాడుతోంది. గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు దీనిపై శ్రద్ధ చూపకపోవడంతో స్థానిక క్రీడాకారులకు అవస్థలు తప్పడం లేదని వాపోతున్నారు. పార్కులో చెత్తతో పాటు వ్యర్థాలు పేరుకుపోయి అసౌకర్యంగా ఉందన్నారు. దీని చుట్టూ ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ పాడవడంతో వీధి శునకాలకు కేంద్రంగా మారిందన్నారు.

అవస్థలు తప్పడం లేదు..

గ్రామంలో వాలీబాల్ ఆడే ఆటగాళ్లు చాలా మంది ఉన్నారు. క్రీడలో నైపుణ్యం సాధించేందుకు అవసరమైన వాతావరణం పార్కులో లేదు. అరకొర సదుపాయాలతో ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా పార్కులో సుందరీకరణతో పాటు మౌలిక వసతులు కల్పించాలని కోరుతున్నాం. **- గొల్లపల్లి తేజ, వాలీబాల్ క్రీడాకారుడు, మురమండ**

కానరాని పారిశుద్ధ్యం

సీతానగరం, న్యూస్‌టుడే: రాజానగరం నియోజకవర్గంలో పలు చోట్ల స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలు సరిగా జరగడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిసరాల పరిశుభ్రతతోపాటు రహదారుల పక్కనే వ్యర్థాలు కనిపించకుండా సంపద సృష్టి కేంద్రాలకు తరలించాలనే ఆదేశాలు అమలుకావడం లేదంటున్నారు. శ్రీరామ నగరం వద్ద రోడ్డు పక్కనే గుట్టలుగా పేరుకుపోయిన వ్యర్థాల నుంచి భరించలేని దుర్వాసన వెదజల్లుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. స్వచ్ఛ సంకల్పం పేరుతో వ్యర్థాలను సేకరించే రిక్షాలను ఐదేళ్ల క్రితం వైకాపా పంపిణీ చేసి ఆ తర్వాత పట్టించుకోకపోవడంతో రఘుదేవపురం పంచాయతీలో తుప్పు పట్టి పాడైపోయాయి. ఈ సమస్యపై పంచాయతీ కార్యదర్శి ఫణికుమార్‌ను వివరణ కోరగా పేరుకుపోయిన వ్యర్థాలను ఎత్తేందుకు రూ.50 వేలతో అంచనాలు పూర్తిచేశామని, రెండు రోజుల్లో జేసీబీలతో తొలగిస్తామని వివరించారు.

శ్రీరామనగరం రోడ్డుపక్కనే గుట్టలుగా వ్యర్థాలు

రఘుదేవపురంలో పాడైపోతున్న రిక్షాలు

ఈ ట్యాంక్ ఏకాలం నాటిదో..?

బలభద్రపురం శివారు తాతానగరంలోని ఈ ఓవర్ హెడ్ ట్యాంక్ ఎప్పుడు కూలిపోతుందో అన్నట్లు దర్శనమిస్తుంది. రంగులేని ఎన్ని రోజులు అయిందో. దీనిలో నీరు తాగితే ఎలాంటి రోగాలు వస్తాయోననే భయం ఇక్కడివారిని వేధిస్తోంది. చుట్టూ నాచు పట్టి, రావి మొక్కలు మొలిచాయి. దీనిపై ఇన్‌చార్జి కార్యదర్శి లక్ష్మీనారాయణ వివరణ కోరగా ట్యాంక్ లోపల ప్రతి వారం శుభ్రం చేయిస్తున్నామని, బయట పట్టిన నాచు, మొక్కల్ని తొలగిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, బిక్కవోలు**

సిమెంటు బల్లలు ఏర్పాటు

దాతను సత్కరిస్తున్న స్థానికులు, వైద్యురాలు వనజకుమారి

గోకవరం, న్యూస్‌టుడే: మాజీ ఎంపీపీ డీవీవీ సూర్యనారాయణ, ఆయన కుమారుడు దాసరి సీతారామకృష్ణ ప్రజల సౌకర్యార్థం గోకవరంతో పాటు మండలంలో పలుచోట్ల రూ.లక్ష విలువైన 16 సిమెంటు బల్లలను ఏర్పాటు చేయించారు. గోకవరంలో ప్రభుత్వ ఆసుపత్రితో పాటు పోలీస్‌స్టేషన్, తంటికొండకు వెళ్లే జంక్షన్ ఆర్చి వద్ద, తంటికొండ వేంకటేశ్వరుని ఆలయం, సచివాలయం, గాదెలపాలెంలో ఈశ్వరుని ఆలయాల వద్ద వీటిని ఏర్పాటు చేశారు. గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు రాయవరపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదివారం దాత డీవీవీ సూర్యనారాయణను సత్కరించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ వనజాకుమారి, నాయకులు రాము, బోసుబాబు, సిరి పాల్గొన్నారు.

కోటి పార్థివ శివలింగాల తయారీలో భాగస్వాములు కావాలి

దివాన్‌చెరువు(రాజానగరం), న్యూస్‌టుడే: భోగలింగేశ్వర ధార్మిక సేవా సమితి వారు కోటి పార్థివ శివలింగాలు (బంకమట్టితో)తయారు చేయించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా దివాన్‌చెరువులోని లక్ష్మీ గణపతి ఆలయ క్షేత్ర సముదాయంలో సోమవారం నుంచి అక్టోబరు పదో తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించ తలపెట్టారు. భక్తులు ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొనాలని సేవా సమితి సభ్యులు కోరారు.

బీఎంపీ సంఘ సమావేశం

ఏవీఐ రోడ్డు: ది ఎ.పి.స్టేట్ బేసిక్ మెడికల్ ప్రాక్టిషనర్స్ అసోసియేషన్(బీఎంపీ) రాజమహేంద్రవరం గ్రామీణ మండలశాఖ సర్వసభ్య సమావేశం దానవాయిపేటలో ఆదివారం నిర్వహించారు. సంఘ 39వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అసోసియేషన్ సభ్యులంతా ముందుగా జెండా ఎగురవేశారు. గంగా ఎమర్జెన్సీ ఆసుపత్రి వైద్యులు పరమహంస, చైతన్య, స్పందన, వెంకటేష్ పాల్గొని పలు అంశాలపై మాట్లాడారు. సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు లంక సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.కె.ఇమాన్, గ్రామీణ మండల శాఖ అధ్యక్షుడు సిద్ధు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా

BOI

స్వాధీన ప్రకటన అనుబంధం IV (నిబంధన 8(1)) (స్థిరాస్తి కొరకు)

రౌతు భవనం గ్రౌండ్ ఫ్లోర్, సాయికృష్ణ థియేటర్ ఎదురుగా, రాజమండ్రి, ఫోన్: 0883-2463386, 2442548

క్రింది సంతకదారుడు బ్యాంక్ ఆఫ్ ఇండియాకు అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (2002 నాటి చట్టం 54) మరియు 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని నిబంధన 3తో చదవబడినేలా సెక్షన్ 13 (12) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని రుణగ్రస్తులైన శ్రీమతి పల్లబొట్టి శాంతి కుమారి మరియు శ్రీ బదిరెడ్డి శ్రీనివాస్ వార్లకు నోటీసులో వివరించిన బకాయి మొత్తం రూ. 42,03,647.40/- (రూపాయలు నలభై రెండు లక్షల మూడువేల ఆరువందల నలభై ఏడు మరియు పైసలు నలభై మాత్రమే) మరియు 29-04-2024 నుంచి అయిన పట్టీతో గల మొత్తాన్ని సదరు నోటీసు అందిన తేదీ నుంచి గల 60 రోజులలోగా చెల్లించమని కోరుతూ తేదీ:05-07-2024తో ఒక డిమాండ్ నోటీసు ఇవ్వడమైనది.

రుణగ్రస్తులు సదరు బకాయి మొత్తాన్ని చెల్లించనందున క్రింది సంతకదారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిబంధనలలోని నిబంధన 8తో చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13లోని ఉప-సెక్షన్ (4) క్రింద తనకు లభించిన అధికారాలను వినియోగించుకొని దిగువ వివరించిన ఆస్తిని తేది 24 సెప్టెంబరు 2024న స్వాధీనపర్చుకొన్నట్లుగా తెలుపుటకు రుణగ్రస్తులకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఎవ్వరూ ఎలాంటి వ్యవహారం చేయరాదని. ఒకవేళ ఎవ్వరైనా సదరు ఆస్తితో వ్యవహారం చేసినచో బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు తమ బకాయి మొత్తం రూ. 42,03,647.40లు మరియు దానిపై అయిన పట్టీ మొత్తంలపై తీసుకోనున్న చర్యలకు బాధ్యులగుదురని ముఖ్యంగా రుణగ్రస్తులకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుటకు లభించే సమయం పై చట్టంలోని సెక్షన్ 13లోని ఉప-సెక్షన్ (8)లో గల అంశాలపై రుణగ్రస్తులు శ్రద్ధ వహించాల్సినదిగా కోరడమైనది.

ఆస్తి వివరాలు

1. రిజిస్టర్డ్ సేల్‌డీడ్ తేది:12-04-2022, పత్రం సం. 2571/2022 ప్రకారం గల ఆస్తి షెడ్యూల్ తూర్పుగోదావరి జిల్లా, కడియం ఉప-రిజిస్ట్రార్ కార్యాలయం హద్దులు, కడియం మండలం, కడియం గ్రామం మరియు గ్రామ పంచాయతీ, జి.మెట్ట భూములు, ఆర్.ఎస్. నెం.483/1బి, భూకు నెం. 9, విస్తీర్ణం 145-12 చ॥గజాలు, లేదా 121.33 చ॥మీ॥ల స్థలం, గ్రౌండ్ మరియు 1ప అంతస్తుతో నివాస భవనం, డో.నెం. 9-63తో దాని అన్ని ఈజిమెంట్ హక్కులతో మరియు హద్దులు:

తూర్పు: ఎం.గంగాధారపుకి చెందిన స్థలంలోని గృహం మరియు స్థలం 37'-6"; **పడమర:** ఎ.వెంకటేశ్వరరావు గారి గృహం 37'-6"; **ఉత్తరం:** రాజవీధి 36'-8"; **దక్షిణం:** నేతి భాస్కరరావు గృహం మరియు అవిరెడ్డి శ్రీను గారి గృహం. 33'-00".

పైన వివరించిన వాటికి లోబడి విస్తీర్ణం 145-12 చ॥గజాలు లేదా 121-33 చ॥మీ॥ల స్థలం, గ్రౌండు మరియు మొదట అంతస్తుతో నివాస భవనం. అన్ని ఈజిమెంటరీ హక్కులతో గలదు.

సం/-

రాజమండ్రి, తేది: 24-09-2024.

చీఫ్ మేనేజర్ & SARFAESI అధీకృత అధికారి వారు బ్యాంక్ ఆఫ్ ఇండియా.

అన్నదాతలకు సత్కారం

**రాజానగరం, న్యూస్‌

కొవ్వూరు

• కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

వీనులవిందుగా సంగీత కచేరి

రాజమహేంద్రవరం సాంస్కృతికం: సంగీతలహరి సాంస్కృతిక సేవా సమితి నెలవారీ సంగీత సభ ఆదివారం సాయంత్రం జరిగింది. దానవాయిపేట పాండురంగస్వామిఎ ఆలయ ప్రాంగణంలోని వేదికపై నిర్వహించిన సభలో మల్లాది నరసింహారావు కర్ణాటక గాత్ర సంగీత కచేరి వీనుల విందుగా సాగింది. వంగల నరసింహాచార్యులు మృదంగం, పురాణం గణపతి వయోలిన్‌పై సహకారం అందించారు. సంస్థ నిర్వాహకుడు ఎం.ఈశ్వర కుమార్‌దేవ్ కళాకారులను సత్కరించారు. పలువురు సంగీతాభిమానులు హాజరయ్యారు.

దసరాకి ముస్తాబవుతున్నవిగ్రహాలు

బొమ్మూరు: దసరా ఉత్సవాల నేపథ్యంలో శాటిలైట్‌సిటీ, బొమ్మూరు, మోరంపూడిలో దుర్గమ్మ విగ్రహాలు పూజలందుకోవడానికి ముస్తాబవుతున్నాయి. వివిధ రంగుల్లో సైజుల వారీగా వీటిని తయారు చేస్తున్నారు. ధర రూ.3 వేల నుంచి రూ.10 వేలకుపైగా ఉంటాయని నిర్వాహకులు చెబుతున్నారు.

అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ కార్యవర్గం ఎన్నిక

నిడదవోలు, న్యూస్‌టుడే: పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మల్టీపర్పస్ కమ్యూనిటీ భవన కమిటీ సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా గుమ్మడి జయరాజు, అధ్యక్షుడిగా బయ్యే వెంకట్రావు, ఉపాధ్యక్షుడిగా నూతులపాటి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా నక్కా వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా బయ్యే లక్ష్మణరావు, కార్యనిర్వాహక కార్యదర్శిగా బైపే రాజేశ్వరరావు, కోశాధికారిగా ఎలిపిన సత్యనారాయణ ఎన్నికయ్యారు. సలహాదారులుగా ఎన్.జయరాజు, ఖండవల్లి వెంకట్రావు, ఎండీ అస్లామ్‌లను ఎంపికచేశారు. నూతన అధ్యక్షుడు వెంకట్రావు మాట్లాడుతూ కమ్యూనిటీ భవనాన్ని మరింతగా ఆధునికీకరించి, అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

దిగజారిన పారిశుద్ధ్యం

సమస్య: గ్రామంలో ఎక్కడ చూసినా చెత్తతో పాటు మురుగునీటి నిల్వలు కనిపిస్తున్నాయి. పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేయకపోవడంతో పరిసరాలన్నీ అపరిశుభ్రంగా మారుతున్నాయి. పంచాయతీ కార్మికులతో పనులు చేయించేలా చర్యలు తీసుకోవాలి. **- ఇ.రాంబాబు, వేళ్లచింతలగూడెం**

సమాధానం: అపరిశుభ్రంగా గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేసేలా చర్యలు తీసుకుంటాం. **- సాంబమూర్తి, పంచాయతీ కార్యదర్శి**

– న్యూస్‌టుడే, గోపాలపురం

సమస్య: అరుంధతి కాలనీలో మురుగునీరు నిలిచి ఇబ్బందులు పడుతున్నాం. నీరు వెళ్లే మార్గంలో వ్యర్థాలు ఉన్నాయి. దుర్వాసన వస్తోంది. రాత్రిళ్లు దోమలు సంచరిస్తున్నాయి **- స్థానికుడు, అన్నదేవరపేట**

సమాధానం: డ్రెయిన్‌ను శుభ్రం చేయించి మురుగునీరు వెళ్లేలా పూడికతీత పనులు చేయిస్తాం. ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం. **- వీరన్న, పంచాయతీ కార్యదర్శి**

– న్యూస్‌టుడే, తాళ్లపూడి

తూడు తొలగించాలి

సమస్య: మండలంలోని చివటం పరిధిలో డ్రెయిన్‌లో తూడు పెరిగింది. దీంతో మురుగునీరు ముందుకు ప్రవహించటానికి ఆటంకం ఏర్పడింది. వీటిని తొలగించాలి. **- టి.శ్రీనివాసు, స్థానికుడు**

సమాధానం: పరిశీలించి ప్రధాన డ్రెయిన్‌లో తూడు తొలగించే చర్యలు చేపడతాం. **- వెంకటేశ్వరరావు, ఏఈ**

– న్యూస్‌టుడే, ఉండ్రాజవరం

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కొవ్వూరు: 80085 74497
నిడదవోలు: 80085 74501, గోపాలపురం: 91212 29084

మినీ గోకులాలు.. ఆవేదనలో రైతులు

షెడ్లు నిర్మించుకున్నవారికి అందని బిల్లులు

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: మినీ గోకులాల పేరిట పశువుల షెడ్ల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తూ గతంలో తెదేపా ప్రభుత్వం రైతులకు అండగా నిలిచింది. *2018-19* సంవత్సరంలో లబ్ధిదారులను ఎంపికచేసి వారికి షెడ్ల నిర్మాణం నిమిత్తం నిధులు మంజూరు చేసింది. ఆ నిధులతో రైతులు నిర్మాణాలు ప్రారంభించారు. ఈలోగా ఎన్నికలొచ్చి ప్రభుత్వం మారడంతో అన్నదాతలను పట్టించుకునేవారే కరవయ్యారు. వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్న అయిదేళ్లూ వీటిని గాలికొదిలేసింది. అప్పట్లో మినీ గోకులాల షెడ్ల నిర్మించుకున్న రైతులకు బిల్లులు రాకపోవడంతో వారంతా కూటమి ప్రభుత్వంపైనే ఆశలు పెంచుకున్నారు. అప్పులు చేసి షెడ్లు నిర్మించుకున్నవారంతా బిల్లులు రాకపోవడంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పైన గూడు, మేతకు అరలు, నీరు వెట్టటానికి కుండీ, మలమూత్రాలు మళ్లించడానికి ప్రత్యేక కాలువ ఇలా అన్ని వసతులను రైతులు సమకూర్చారు. ఉండ్రాజవరం, నిడదవోలు, పెరవలి, కొవ్వూరు తదితర ప్రాంతాల్లో దాదాపు *50* వరకు షెడ్లు ఏర్పాటయ్యాయి.

వెలగదుర్రులో నిర్మించిన మినీగోకులం పశువుల షెడ్డు

నిబంధనలు ఇలా..

రెండు, మూడు పశువులు ఉన్న రైతు అరసెంటు స్థలం చూపిస్తే మినీ గోకులం పథకం ద్వారా రూ.లక్ష నిధులను అప్పటి తెదేపా ప్రభుత్వం మంజూరుచేసింది. దీనికి లబ్ధిదారు వాటాగా రూ.*10* వేలు చెల్లించారు. నాలుగు పశువులు ఉంటే షెడ్డు నిర్మాణానికి సెంటు స్థలం అవసరమైంది. దీనికి రూ.*1.5* లక్షలు మంజూరుచేసింది. ఆరు పశువులుంటే షెడ్డుకు రూ.*1.8* లక్షలు విడుదల చేసింది. ఈ షెడ్డు ఏర్పాటుకు సెంటున్నర స్థలం అవసరమైంది. అలాగే లబ్ధిదారుని వాటా అప్పటి వరకు *10* శాతంగా ఉండగా *30* శాతం చెల్లించాలని ప్రభుత్వం మార్పులు చేసింది.

షెడ్డుకు సమీపంలో నిర్మించిన నీళ్ల కుండీ

రూ.60 వేలు రావాలి..

మినీ గోకులాల ద్వారా పక్కా షెడ్లు నిర్మించాను. నింబధనలు మార్చుచేసి ముందుగా చెప్పిన దానికంటె ఎక్కువ సొమ్ము నాతో కట్టించారు. అప్పులు చేసి షెడ్లు నిర్మించుకున్నాం. వైకాపా హయాంలో అయిదేళ్లూ బిల్లులు రాలేదు. కూలి పనుల బాపతు గతంలో కొంతవరకు సొమ్ము చెల్లించారు. అప్పట్లో చేసిన అప్పులకు వడ్డీ పెరుగుతోంది. నాకు రూ.*60* వేల వరకు బిల్లులు రావాలి. వెంటనే ఇప్పించి ఆర్థికంగా చేయూతనివ్వాలి.

- ఎ.వెంకటేశ్వరరావు, రైతు, తాడిపర్రు

ప్రతిపాదనలు పంపాం..

గతంలో బిల్లుల కోసం లబ్ధిదారుల వివరాలతో ఉన్నతాధికారులకు నివేదిక అందించాం. కొంత మేర బిల్లులు లబ్ధిదారుల ఖాతాల్లో జమయ్యాయి. మరికొంత మొత్తం రావాల్సి ఉంది. ఇటీవల మళ్లీ అంచనాలు తయారుచేయాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి. మళ్లీ ప్రతిపాదనలు పంపాం. రైతులకు బిల్లులు త్వరలోనే చెల్లించేలా చర్యలు తీసుకుంటాం. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మినీ గోకులాల పథకం అమలు చేస్తున్నాం.

- ఎం.సత్యనారాయణ, ఏపీవో, ఎన్‌ఆర్‌ఈజీఎస్, ఉండ్రాజవరం

తెదేపాను మరింత బలోపేతం చేయాలి

కొవ్వూరు పట్టణం: కూటమి ప్రభుత్వ చారిత్రాత్మక విజయానికి పార్టీ బాధ్యుల పాత్ర ప్రశంసనీయమని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరు నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జులకు ఆదివారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సభ్యత్వాల నమోదు ప్రక్రియను ప్రతిష్ఠాత్మకంగా చేపట్టాలన్నారు. వంద రోజుల పాలన ప్రగతిని క్షేత్ర స్థాయికి తీసుకెళ్లాలన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా ఈ ప్రక్రియను కొనసాగించి పార్టీ మరింత బలోపేతానికి ప్రణాళికాబద్ధంగా పని చేయాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బీఎంపీ సంఘ సమావేశం

ఏవీఏ రోడ్డు: ది ఎ.పి.స్టేట్ బేసిక్ మెడికల్ ప్రొఫెషనర్స్ అసోసియేషన్ రాజమహేంద్రవరం గ్రామీణ మండలశాఖ సర్వసభ్య సమావేశం దాన వాయిపేటలో ఆదివారం నిర్వహించారు. సంఘ 39వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అసోసియేషన్ సభ్యులంతా ముందుగా జెండా ఎగురవేశారు. గంగా ఎమర్జెన్సీ ఆసుపత్రి వైద్యులు పరమహంస, చైతన్య, స్పందన, వెంకటేష్ పాల్గొని పలు అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు లంక సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మా శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్. కె.ఇమామ్, గ్రామీణ మండల శాఖ అధ్యక్షుడు ఎస్. కె.సిద్దు పాల్గొన్నారు.

పుంతరోడ్డులో తుప్పల తొలగింపు

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: పుంతరోడ్ల సమస్యపై ఇటీవల ఈనాడులో ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. తాడిపర్రు పరిధిలో పుంతరోడ్లకు ఇరుపక్కలా పెరిగిన తుప్పలను జేసీబీ సాయంతో ఆదివారం తొలగించారు. ఫలితంగా రైతుల రాకపోకలకు అవకాశం ఏర్పడింది. పంటలను లారీ, ఇతర వాహనాల్లో తరలించటానికి ఇబ్బందులు తొలగాలయని రైతులు చెబుతున్నారు.

తాడిపర్రు పుంతరోడ్డులో జేసీబీతో తొలగిస్తున్న తుప్పలు

మాజీ సర్పంచి సత్యనారాయణ మృతి

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు మండలం ఉనకరమిల్లి మాజీ సర్పంచి పోలిరెడ్డి సత్యనారాయణ (80) ఆదివారం వృద్ధాప్య సమస్యలతో మృతిచెందారు. తెదేపా పట్టణ అధ్యక్షుడు కొమ్మిన వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ, తోట అన్నవరం, ఎస్. రమణ, కరీం తదితరులు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

అంబులెన్స్ ప్రారంభం

చాగల్లు, న్యూస్‌టుడే: సకాలంలో ప్రాణాలు కాపాడేందుకు నూతన అంబులెన్సు సర్వీసును అందిస్తున్న ప్రవంతి హెల్పింగ్ హ్యాండ్స్ సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ప్రవంతి హెల్పింగ్ హ్యాండ్స్ కన్వీనర్ కొఠారు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబులెన్సును ఆదివారం నెలటూరులో ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు మాట్లాడారు. నాయకులు ఆళ్ల హరిబాబు, నాదెండ్ల శ్రీరామ్, కరుటూరి సతీష్, కేతా సాహెబ్, డి.సూర్యచంద్రరావు, పోలిశెట్టి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

కోటసత్తెమ్మకు పుష్పాలంకరణ

కోటసత్తెమ్మ తల్లి

సుందరేశ్వరుని అభిషేకిస్తున్న అర్చకులు

నిడదవోలు, న్యూస్‌టుడే: తిమ్మరాజుపాలెంలోని కోటసత్తెమ్మ అమ్మవారిని ఆదివారం ప్రత్యేకంగా పూలతో అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలుచేశారు. భకుల దర్శనాలు, అన్నదాన ట్రస్టు, ప్రసాదాల విక్రయాల ద్వారా ఆలయానికి రూ.1,08,800 ఆదాయం సమకూరింది. కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త దేవుల పల్లి రవిశంకర్, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ వి.హరి సూర్యప్రకాశ్, ఆలయ ప్రధానార్చకుడు ఎస్వీకేఏశర్మ ఉన్నారు.

సుందరేశ్వరునికి లక్షపత్రి పూజ

కొవ్వూరు పట్టణం: కొవ్వూరు గోస్పాద క్షేత్రంలోని సుందరేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం లక్షబిల్వార్చన, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. లక్షపత్రి పూజా కమిటీ ఆధ్వర్యంలో రుత్వికులు గణపతి పూజ, పుణ్యాహవచన, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, లక్ష పత్రి పూజ చేశారు. సాయంత్రం రుద్రహోమం, బాలాత్రిపుర సుందరికి సహస్ర కుంకుమార్చన, వేదస్వస్తి, నిర్వహించారు. పూజల అనంతరం దేవతామూర్తులకు విశేషాలంకరణలు చేశారు.

తులాభారంతో మొక్కుల చెల్లింపు

దేవరపల్లి: దేవరపల్లిలోని శ్రీబాలదుర్గమ్మ ఆలయంలో తులాభారంతో భక్తులు మొక్కులు చెల్లించుకుంటున్నారు. జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం గ్రామానికి చెందిన బల్లే సాయికృష్ణ, నాగవెంకట సత్యశ్రీ దంపతుల కుమార్తె గీతిక వెంకట వైభవికి ఆదివారం ఆలయంలో పటికబెల్లంతో తులాభారం వేశారు. అనంతరం వాటిని అమ్మవారికి సమర్పించారు. దీంతో ఇప్పటివరకు 634 తులాభారాలు పూర్తయ్యాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

వైభవంగా రథోత్సవం

కోరుకొండ: శ్రీరంగపట్నం గౌరీ సెంటరులో నెలకొల్పిన వినాయక విగ్రహాలను నూతనంగా తయారు చేసిన రథంపై ఆదివారం ఊరేగించారు. ఎమ్మెల్యే బలరామకృష్ణ, వెంకటలక్ష్మి దంపతులు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, కంబాల శ్రీనివాసరావు తదితరులు వేర్వేరుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నేడు సర్వసభ్య సమావేశం

తాళ్లపూడి: తాళ్లపూడి మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ పోశిరాజు అధ్యక్షతన సోమవారం సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో రమణ తెలిపారు.

అధ్వానమార్గం.. అవస్థలమయం

ప్రక్కిలంక నుంచి గోపాలపురం వరకు రెండు వరుసల ఆర్‌అండ్‌బీ రహదారి అధ్వానంగా మారి ప్రమాదాల భారిన పడుతున్నామని వాహనదారులు వాపోతున్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో దీనిని నిర్మించారు. అప్పట్లో గుంతలు పడిన చోట చేపట్టిన పనులు నాణ్యత లోపంతో ఉండటంతో రహదారి కుంగిపోయి మరలా గుంతల పడ్డాయని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలవరం నుంచి ప్రక్కిలంక మీదుగా గోపాలపురం వరకు నిత్యం వందల సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. సుమారు *20* గ్రామాలను కలుపుతు ఉన్న ఈ రహదారిని బాగుచేయాలని ఆయా ప్రాంతాల వారు కోరుతున్నారు. దీనిపై ర.భ.శాఖ అధికారులను వివరణ కోరగా పరిశీలించి మరమ్మతు పనులు చేయిస్తామని చెబుతున్నారు.

– న్యూస్‌టుడే, తాళ్లపూడి

కాలువ కాదు... ప్రధాన రహదారే..

ఇదేదో పిల్లకాలువలా ఉంది కదూ అనుకుంటున్నారా..? అయితే అది పిల్లకాలువ కాదు.. నిడదవోలు మండలం గోపవరం నుంచి డి.ముప్పవరం వెళ్లే ఆర్‌అండ్‌బీ ప్రధాన రహదారి. గోపవరం మలుపులో రహదారే కాలువను మరిపించేలా గుంత ఏర్పడింది. నిత్యం రాకపోకలు సాగించే వాహనదారులు పడుతూ.. లేస్తూ సాగుతున్నారు. ఇదే మార్గంలో నిత్యం రాజమహేంద్రవరం, తణుకు, భీమవరం, పాలకొల్లు పట్టణాలకు వేల సంఖ్యలో వాహనాలు పరుగులు తీస్తుంటాయి. రాత్రివేళల్లో గుంతలు కనిపించక ద్విచక్ర వాహనదారులు పడి గాయాలపాలవుతున్నారు.

– న్యూస్‌టుడే, నిడదవోలు

పాదులు పెరిగి.. నియంత్రిక మునిగి

దేవరపల్లి మండలం యర్రగూడెంలోని సెయింట్ జోసెఫ్ ప్రైవేటు పాఠశాల సమీపంలో జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న విద్యుత్తు నియంత్రిక పాదుల మధ్య చిక్కుకుంది. నిత్యం వందల సంఖ్యలో వాహనాల రాకపోకలు సాగే రహదారిని ఆనుకుని ట్రాన్స్‌ఫార్మర్ ఉండడంతో ఎప్పుడైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. వర్షాకాలం నేపథ్యంలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలగక ముందే అధికారులు స్పందించి తొలగించే చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. దీనిపై విద్యుత్తు శాఖ ఏఈ సురేష్‌ని వివరణ కోరగా వెంటనే పరిశీలించి పాదులు తొలగించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, దేవరపల్లి

నాచుపట్టి.. రోగాలు తిరగబెట్టి..

దేవరపల్లి మండలం కురుకూరు ఎస్సీకాలనీలోని మంచినీటి ట్యాంక్ నాచుపట్టి.. పెచ్చులూడుతూ ప్రమాదకరంగా మారింది. ఈ ట్యాంక్‌ను *1987*వ సంవత్సరంలో నిర్మించడంతో శిథిలావస్థకు చేరుకుంది. అంచుల నుంచి నీరుకారుతూ కుళాయిల వరకు నాచుపట్టి దుర్గంధం వ్యాపిస్తోంది. నిత్యం కాలనీవాసులు ఈ కుళాయిల నుంచే తాగునీటిని తీసుకువెళ్తున్నారు. ట్యాంకు చుట్టూ నీటినిల్వతో దోమలు విజృంభిస్తున్నాయి. ట్యాంకు వద్దకు వస్తే వ్యాధులు వ్యాపించేలా ఉన్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే కాలనీలో జ్వరాలు వ్యాపిస్తున్నాయి. దీనిపై ఇన్‌ఛార్జి ఎంపీడీవో పి.ప్రభాకరరావును వివరణ కోరగా పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామన్నారు. **– న్యూస్‌టుడే, దేవరపల్లి**

ఎమ్మెల్యేకు రూ.లక్ష చెక్కు అందిస్తున్న ప్రతినిధులు

బ్యాడ్మింటన్ అసోసియేషన్ రూ.లక్ష విరాళం

కొవ్వూరు పట్టణం: వరద బాధితులకు అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరు బ్యాడ్మింటన్ అసోసియేషన్ (కేబీఏ) ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితుల కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి చెందేలా రూ.లక్ష చెక్కును ఆదివారం అందించారు. అల్లూరి వెంకటేశ్వరరావు మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో కేబీఏ కార్యదర్శి పొట్రు మురళీకృష్ణ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపుతో అన్ని వర్గాలూ తోడ్పాటునందిస్తున్నాయన్నారు. ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కంతమణి రామకృష్ణ, అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు సూరపనేని చిన్ని, దాయన రామకృష్ణ, అసోసియేషన్ కోశాధికారి ఎం.దుర్గాప్రసాద్, పాలడుగుల లక్ష్మణరావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వైకాపాలో వీధికెక్కిన విభేదాలు

ఛైర్మన్ పీఠం కోసం పట్టు

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు పురపాలక సంఘం వైకాపాలో విభేదాలు వీధికెక్కాయి. మున్సిపల్ ఛైర్మన్ పీఠం కోసం ఒకే పార్టీలో సభ్యుల మధ్య వివాదం ముదురుతోంది. 2021లో జరిగిన ఎన్నికల సమయంలో ఛైర్మన్ పీఠంపై ఓ ఒప్పందం జరిగింది. దీని ప్రకారం ప్రస్తుత ఛైర్మన్ భూపతి ఆదినారాయణ రెండున్నరేళ్లు, 21వ వార్డు కౌన్సిలర్ కామిశెట్టి వెంకటసత్యనారాయణ రెండేళ్లు, మిగిలిన ఆరు నెలల కాలం 6వ వార్డు కౌన్సిలర్ పువ్వల రతీదేవి ఆ పదవిలో ఉండాలనేది ఒప్పంద సారాంశం. అప్పట్లో వైకాపా సభ్యులుగా గెలిచిన 27 మంది కౌన్సిలర్లు సంతకాలు చేశారు. ఒప్పందం ప్రకారం ఆదినారాయణ

సమావేశాన్ని బహిష్కరిస్తున్న వైకాపా కౌన్సిలర్లు (పాతచిత్రం)

పదవీకాలం పూర్తయిన తర్వాత ఛైర్మన్‌గా బాధ్యతలు తీసుకోవాల్సిన సత్యనారాయణ అనారోగ్యానికి గురవడం, ఈలోగా సాధారణ ఎన్నికలు రావడంతో ఒప్పందాన్ని గాలికొదిలేశారు. ఇలాగే మరో ఏడాది గడిచిపోయింది. ఇదిలా ఉండగా ఎన్నికల ముందు నుంచి అప్పటి ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడుకు ఛైర్మన్ ఆదినారాయణకు మధ్య దూరం పెరిగింది. ఎన్నికల సమయంలో ఛైర్మన్ కుటుంబం మినహా ఆయన సొంత బంధువులంతా జనసేన పార్టీలో చేరారు. ఎన్నికల్లో వైకాపా ఘోర ఓటమి చవిచూడటంతో ఛైర్మన్ మార్పు విషయం మరో మూడు నెలల పాటు చర్చకు రాలేదు. అనంతరం మాజీ ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఆదినారాయణ రాజీనామా చేసి సత్యనారాయణకు ఛైర్మన్ పదవి ఇవ్వాలని సూచించారు. అయితే ఆయన అంగీకరించలేదు. కొద్దిరోజుల తర్వాత ఛైర్మన్ ఆదినారాయణ విలేకరుల సమావేశంలో ఒప్పంద వివరాలను వెల్లడించారు. తాను రాజీనామాకు సిద్ధమని, మాజీ ఎమ్మెల్యేతో తనకు కొన్ని వ్యవహారాలు ఉన్నాయని అవి తేలిన మరుక్షణం పదవి నుంచి వైదొలగుతానని ప్రకటించారు. అంతవరకు రహస్యంగా నాలుగు గోడల మధ్య జరిగిన చర్చలు ప్రస్తుతం వీధిలోకి వచ్చాయి.

కౌన్సిల్ సమావేశం బహిష్కరణ..

ఛైర్మన్ పదవికి ఆదినారాయణ రాజీనామా చేయకపోవడంతో ఈనెల 27న జరిగిన కౌన్సిల్ సమావేశాన్ని 24 మంది వైకాపా కౌన్సిలర్లతో పాటు కోఆప్షన్ సభ్యులు సైతం బహిష్కరించారు. ఛైర్మన్, వైస్‌ఛైర్‌పర్సన్ గంగుల వెంకటలక్ష్మి, మరో కౌన్సిలర్ మద్దిపాటి నాగశ్రీ మాత్రమే కౌన్సిల్ హాలులో మిగిలారు. మిగిలిన వారంతా బయటకు వచ్చేశారు. అనంతరం వారంతా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యేతో ఛైర్మన్ వ్యవహారాల సమస్య కొలిక్కి వచ్చిందని, రాజీనామా చేయాలని డిమాండ్‌చేశారు. పట్టణంలో గత మూడున్నరేళ్లుగా అభివృద్ధి పనులు జరగలేదని విమర్శలకు దిగారు. నామమాత్రంగా నిర్వహించే సమావేశాలకు రావడం వెళ్లడం మినహా తామేం చేయలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశం ప్రస్తుతం పట్టణంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వైకాపా అధికారంలో ఉన్నంతకాలం గుర్తుకురాని అభివృద్ధి అంశాలు గత రెండు సమావేశాల్లో ఆ పార్టీ కౌన్సిలర్లు మాట్లాడటం విడ్డూరంగా ఉందని పట్టణ ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.

వ్యసనాలకు దూరంగా ఉండాలి

గోపాలపురం: యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని, అందుకు క్రీడలు దోహదం చేస్తాయని ఎస్సై కె.సతీష్‌కుమార్ పేర్కొన్నారు. గోపాలపురం పంచాయతీ పరిధిలోని పెద్దగూడెంలో శనివారం రాత్రి డా.బి.ఆర్.అంబేడ్కర్ స్మారక జూనియర్ వాలీబాల్ పోటీలు ప్రారంభమయ్యాయి. పోటీలను ఆదివారం సాయంత్రం ఎస్సై పరిశీలించి యువతకు పలు సూచనలు చేశారు. మూడు రోజుల పాటు జరిగే పోటీలకు జిల్లా పరిధిలోని పలు ప్రాంతాల నుంచి 25 జట్లు పాల్గొంటున్నాయని నిర్వాహకులు తెలిపారు.

స్థానికులతో మాట్లాడుతున్న ఎస్సై సతీష్‌కుమార్



ఆశ్వీయువాళి
ఉమ్మడి ప.గో.జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్
శ్రీ ముళ్ళపూడి బాపిరాజు గారి తండ్రిగారు
కీ.శే. శ్రీ ముళ్ళపూడి వెంకటరత్నం గారి
మరణానికి చింతిస్తూ,
వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని
భగవంతుని ప్రార్థిస్తూ...
ప్రత్తిపాటి సత్యనారాయణ (ఫ్యాషన్), టుబాకో గ్రోయర్స్
ప్రత్తిపాటి రామలక్ష్మి (పోతవరం)
కుమారుడు: ప్రత్తిపాటి యశ్వంత్ కుమార్ (USA)
కుమార్తె: ప్రత్తిపాటి జాహ్నవి (పారిస్)

పందలపర్రులో ఇసుక తరలింపుపై ఆందోళన

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు మండలం పందలపర్రు ఇసుక స్టాక్ పాయింట్ వద్ద ఇసుక దందాను అరికట్టాలని కోరుతూ లారీ యాజమానులు ఆదివారం ఆందోళన చేపట్టారు. బిల్లులు లేకుండా ఓ వ్యక్తి అక్రమంగా ఇసుక తరలిస్తున్నాడని, అధికారులు అతనికి సహకరిస్తున్నారంటూ ఇసుక స్టాక్ సాయింట్ వద్ద తరలింపునకు అడ్డుకున్నారు. రెండు లారీల్లో బిల్లులు లేకుండా తరలిస్తున్నారని అడ్డుకోవడంతో వాటికి హడావిడిగా బిల్లులు రాసిచ్చారంటూ అధికారులను నిలదీశారు. ఆ రెండు లారీలను సీజ్‌చేయాలని, అప్పుడు లోడింగ్‌కు సహకరిస్తామని నినాదాలు చేశారు. చివరకు పోలీసులు వచ్చి ఆందోళనకారులకు సర్దిచెప్పడంతో వివాదం సద్దుమణిగింది. అదే సమయంలో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు స్థానిక విలేకరులకు సమాచారం రావడంతో వారు అక్కడకు వెళ్లారు. ఒకరు వీడియో చిత్రీకరిస్తుండగా అతనిపై కొందరు దాడికి పాల్పడ్డారు. బాధితుడు తక్షణమే డయల్ 100కు ఫిర్యాదు చేయడంతో ఘటన స్థలానికి పోలీసులు చేరుకున్నారు. అనంతరం బాధితుడు సమీర్‌గూడెం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

ఆందోళన చేస్తున్న లారీ యజమానులు

పదవీ విరమణ శుభాకాంక్షలు
శ్రీమతి & శ్రీ మాతిరెడ్డి రామారావు గారు
పరిపాలనాధికారి (A.O), మండల ప్రజాపరిషత్, తాళ్లపూడి
విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి, అందరి మన్ననలు పొంది,
నేడు పదవీవిరమణ చేయుచున్న
శ్రీ మాతిరెడ్డి రామారావు గార్కి
ఇవే మా పదవీవిరమణ శుభాకాంక్షలు.
మీ శేష జీవితం ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తూ...
భార్య : MNKS కుమారి
కుమార్తెలు : M.సాయి సిరేఖ, B.Tech., M.శిలీష, B.Tech.,
బంధుమిత్రులు, మండల ప్రజా పరిషత్ సిబ్బంది మరియు కార్యదర్శులు

(c) eenadu